మా అక్షరాలు - నిజాల నిప్పుకణికలు

# ప్రజా మంటలు

తెలంగాణ జాతీయ దినపత్రిక

సంపుటి : 5 పేజీలు - 8
సంచిక : 58 వెల - రూ 5:00

Email: prajamantalu@gmail.com www.prajamantalu.com ఎడిటర్: సిహెచ్.వి. ప్రభాకర్ రావు

Published From Jagithyal, Circulated to Jagtial, Jangaon,Jayashankar Bhoopalpally, Jogulamba Gadwal, Kamareddy, Karimnagar, Khammam, Komaram Bheem Asifabad, Mahabubabad, Mahabubnaga Medak,Medchal, Nagarkurnool, Nalgonda, Nirmal, Nizamabad, Peddapalli, Rajanna Sircilla,Rangareddy, Sangareddy, Siddipet, Suryapet, Vikarabad, Wanaparthy, Warangal (Rural), Warangal (Urban), Yada



## సీఏఏపై అసత్య ప్రచారం.. ప్రతిపక్షాలపై మోదీ ఫైర్



లఖ్‌నవూ (ప్రజా మంటలు): సీఏఏ అమలు ప్రక్రియను వేగవంతం చేసిన కేంద్ర ప్రభుత్వం తొలి విడతలో 14 మందికి భారత పౌరసత్వం మంజూరు చేసిన విషయం తెలిసిందే. ఈ చట్టానికి వ్యతిరేకంగా ప్రతిపక్షాలు చేస్తున్న వ్యాఖ్యలపై ప్రధాని నరేంద్ర మోదీ స్పందించారు.కాంగ్రెస్, సమాజ్‌వాదీ పార్టీలపై ధ్వజమెత్తారు.
“భారత్‌కు వచ్చిన శరణార్థులకు సీఏఏ ద్వారా పౌరసత్వం కల్పించే ప్రక్రియ ఇప్పటికే ప్రారంభమైంది. దేశ విభజన, ఇతర కారణాలతో

మిగతా 2లో..

# రాష్ట్ర ఆదాయం పెంచాలి

- వ్యవసాయ, వ్యవసాయేతర భూముల విలువ, స్టాంప్‌డ్యూటీ సవరణపై అధ్యయనం
- జీఎస్టీ ఎగవేత లేకుండా చర్యలు చేపట్టాలి
- మద్యం అక్రమ రవాణా నివారణకు చర్యలు
- ఆదాయం పెంచేందుకు పనిచేయాలి
- రాష్ట్ర బడ్జెట్ టార్గెట్‌లు కలిసి సాధించాలి
- సమీక్షలో సీఎం రేవంత్‌రెడ్డి ఆదేశాలు



హైదరాబాద్, (ప్రజా మంటలు): రాష్ట్రంలో వ్యవసాయ, వ్యవసాయేతర భూముల రిజిస్ట్రేషన్ చార్జీలను సవరించాలని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఆదేశించారు. రాష్ట్రానికి ప్రధానంగా ఆదాయం తెచ్చిపెట్టే వాణిజ్యపన్నులు, స్టాంప్స్ అండ్ రిజిస్ట్రేషన్స్, ఎక్సైజ్, మైనింగ్ విభాగాల అధికారులతో సీఎం రేవంత్‌రెడ్డి గురువారం సచివాలయంలో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా భూముల విలువ, స్టాంపు డ్యూటీ సవరణపై చర్చించారు. హైదరాబాద్‌తోపాటు రాష్ట్రంలో అన్నిచోట్ల భూములు, స్థిరాస్తుల రేట్లు భారీగా పెరిగినప్పటికీ, అదే స్థాయిలో రెవెన్యూ రాబడుల్లో రిజిస్ట్రేషన్లు, స్టాంపుల ద్వారా వచ్చే ఆదాయం పెరగలేదని గుర్తించారు. చాలాచోట్ల భూముల మార్కెట్ విలువకు, వాస్తవ క్రయ, విక్రయాల రేట్లకు పొంతన లేకపోవడం ఇందుకు ప్రధాన కారణమని పేర్కొన్నారు. 2021లో అప్పటి ప్రభుత్వం భూముల విలువను, రిజిస్ట్రేషన్ చార్జీలను పెంచిందని చెప్పారు. ఇప్పటికీ చాలాచోట్ల భూముల మార్కెట్ విలువకు, క్రయ విక్రయ ధరలకు భారీ తేడా ఉన్నదని తెలిపారు. నిబంధనల ప్రకారం ఏడాదికోసారి భూముల మార్కెట్ విలువను సవరించాల్సి ఉంటుందని పేర్కొన్నారు.ఈ నేపథ్యంలో ధరల సవరణకు చర్యలు చేపట్టాలని అధికారులను సీఎం రేవంత్‌రెడ్డి ఆదేశించారు. ఏయే ప్రాంతాల్లో ధరలను సవరించాలి? వ్యవసాయ భూములు, ఖాళీస్థలాలు, ప్లాట్లు, అపార్ట్‌మెంట్లలో.. వేటికి ఎంత సవరించాలి? అనేది శాస్త్రీయంగా నిర్ధారించాలని స్పష్టంచేశారు. రాష్ట్ర రాబడి పెంపుతోపాటు స్థిరాస్తి, నిర్మాణరంగాన్ని ప్రోత్సహించేందుకు వీలుగా భూముల మార్కెట్ ధరల సవరణ జరగాలని సూచించారు. ఇతర రాష్ట్రాలతో పోలిస్తే స్టాంప్ డ్యూటీ ఎంత మేరకు ఉన్నది? దీనిని తగ్గించాలా? పెంచాలా? అనేది కూడా అధ్యయనం చేయాలని ఆదేశించారు. సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాల్లో ఉద్యోగుల కొరత లేకుండా సర్దుబాటుచేయాలని ఆదేశించారు. ఇప్పటికే చాలాచోట్ల అద్దెభవనాల్లో కార్యాలయాలు కొనసాగుతున్నాయని, దీంతో రిజిస్ట్రేషన్లకు వచ్చేవారు చెట్ల కింద నిలబడాల్సి వస్తున్నదని అధికారులు సీఎం దృష్టికి తీసుకెళ్లారు. దీంతో పబ్లిక్ యుటిలిటీ కోసం సేకరించిన స్థలాలను గుర్తించి, కొన్నిచోట్ల అధునాతనంగా మాడల్ సబ్ రిజిస్ట్రార్ ఆఫీసులు నిర్మించాలని, అందుకు సన్నాహాలు చేయాలని సూచించారు.

**సమన్వయంతో పనిచేయండి**

గత ఏడాది ప్రభుత్వ ఖజానాకు వచ్చిన ఆదాయం ఆశాజనకంగా లేదని ముఖ్యమంత్రి అసంతృప్తి వ్యక్తంచేశారు. ఇకపై ప్రతి నెలా ఆదాయ పెంపును సమీక్షించుకోవాలని ఆదేశించారు. రాష్ట్ర బడ్జెట్‌లో నిర్దేశించిన వార్షిక లక్ష్యాన్ని చేరుకునేందుకు కృషిచేయాలని సూచించారు. రాష్ట్ర ఆదాయం పెంచేందుకు అన్ని విభాగాల అధికారులు సమన్వయంతో పనిచేయాలని చెప్పారు. అవినీతి, అక్రమాలకు అడ్డుకట్ట వేయాలని, పన్నుల ఎగవేత లేకుండా కఠినచర్యలు చేపట్టాలని స్పష్టంచేశారు. వార్షిక లక్ష్యానికి అనుగుణంగా ఆదాయం పెంచేందుకు అధికారులు పకా ప్రణాళికతో ముందుకు వెళ్లాలని సూచించారు. అవసరమైన సంసరణలు చేపట్టాలని, శాఖాపరమైన లొసుగులు లేకుండా కట్టుదిట్టంగా వ్యవహరించాలని ఆదేశించారు. జీఎస్టీ ఎగవేత లేకుండా చర్యలు చేపట్టాలని, జీఎస్టీ వసూళ్లు పెంచేందుకు పకాగా ఫీల్డ్ ఇన్‌స్పెక్షన్, ఆడిటింగ్ జరగాలని సూచించారు. జీఎస్టీ ఎగవేతదారులు ఎంతటివారైనా ఉపేక్షించకుండా, నికచ్చిగా పన్నులు వసూలు చేయాలని ఆదేశించారు. వాణిజ్య శాఖలో ఇంతకాలం జరిగిన పొరపాట్లు పునరావృతం కావద్దని హెచ్చరించారు. జీఎస్టీ రిటర్న్ పేరిట వెలుగులోకి వస్తున్న అవినీతికి తావు లేకుండా వ్యవహరించాలని చెప్పారు. గత ఆర్థిక

ప్రత్యేక కోర్టు విచారణకు స్వీకరిస్తే..

## ఈడీ అరెస్టు చేయొద్దు: సుప్రీం కీలక తీర్పు



న్యూఢిల్లీ, (ప్రజా మంటలు): మనీలాండరింగ్ కేసు ల్లో ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ అరెస్టు ప్రక్రియకు సంబంధించి సుప్రీం కోర్టు గురువారం కీలక ఉత్తర్వులు వెలువరించింది. మనీలాండరింగ్ ఫిర్యాదుపై ప్రత్యేక కోర్టు విచారణకు స్వీకరించిన తర్వాత ఆ కేసులో నిందితుడిని ఈడీ అధికారులు అరెస్టు చేయకూడదని వెల్లడించింది. ఒకవేళ సదరు నిందితుడిని కస్టడీలోకి తీసుకోవాలంటే దర్యాప్తు సంస్థ ప్రత్యేక కోర్టు అనుమతి తీసుకోవాల్సిందేనని స్పష్టం చేసింది.“పీఎంఎల్‌ఏ చట్టం సెక్షన్ 44 కింద దాఖలైన మనీలాండరింగ్ ఫిర్యాదులను ప్రత్యేక కోర్టు విచారణకు స్వీకరిస్తే గనుక.. ఆ కేసుల్లో నిందితుడిగా చూపించిన వ్యక్తిని సెక్షన్ 19 కింద అరెస్టు చేసే అధికారం ఈడీకి ఉండదు. ఈ కేసులో ప్రత్యేక కోర్టు జారీ చేసిన సమన్లకు నిందితుడు న్యాయస్థానం ఎదుట హాజరైతే దాన్ని కస్టడీలో ఉన్నట్లుగా పరిగణించకూడదు. ఒకవేళ తదుపరి విచారణ కోసం ఆ వ్యక్తిని ఈడీ కస్టడీకి తీసుకోవాలనుకుంటే.. అప్పుడు దర్యాప్తు సంస్థ ప్రత్యేక కోర్టులో దరఖాస్తు చేసుకోవాలి. దీనిపై న్యాయస్థానం విచారణ జరుపుతుంది. ఈడీ కారణాలతో కోర్టు సంతృప్తి చెందితేనే కస్టోడియల్ విచారణకు అనుమతినిస్తుంది” అని సుప్రీంకోర్టు ధర్మాసనం వెల్లడించింది.

**న్యూస్‌క్లిక్ వ్యవస్థాపకుడి అరెస్టు చట్టవిరుద్ధం**

మనీలాండరింగ్ కేసుల్లో ఈడీ స్వాధీనం చేసుకున్న మెటీరియల్ ఆధారంగా ఓ వ్యక్తి నేరానికి పాల్పడ్డాడని దర్యాప్తు సంస్థ విశ్వసిస్తే అప్పుడు సెక్షన్ 19 కింద నిందితుడిని అరెస్టు చేసే అధికారం ఉంటుంది. అయితే, అరెస్టుకు గల కారణాలను ఈడీ సదరు వ్యక్తికి వీలైంతన త్వరగా తెలియజేయాల్సి ఉంటుంది.

## ఏపీ అల్లర్లపై ఈసీ సీరియస్..

### ఇద్దరు ఎస్పీలు సస్పెండ్..




పల్నాడు (ప్రజా మంటలు): ఆంధ్రప్రదేశ్లో ఎన్నికల అనంతరం హింసపై కేంద్ర ఎన్నికల సంఘం సీరియస్ అయ్యింది. ఏపీ ఎన్నికల్లో సీఎస్ డీజీపీల పనితీరుపై ఈసీ అసంతృప్తి వ్యక్తం చేసింది.అలాగే పల్నాడు, అనంతపురం ఎస్పీలను సస్పెండ్ చేయాలని ఉత్తర్వులు జారీ చేసింది.పల్నాడు కలెక్టర్, తిరుపతి ఎస్పీపై బదిలీ వేటు పడింది. వీరందరిపై శాఖా పరమైన విచారణ చేపట్టాలని సీఎస్, డీజీపీలను ఆదేశించింది ఈసీ. అలాగే పల్నాడు, తిరుపతి, అనంతపురం జిల్లాలకు సంబంధించిన 12 మంది పోలీసు అధికారులపై వేటు పడింది.ప్రత్యేక దర్యాప్తు బృందం ఈ అంశంపై దర్యాప్తు చేసి ఒక్కో కేసుకు సంబంధించి తీసుకున్న చర్యలపై రెండు రోజుల్లో కమిషన్‌కు నివేదిక సమర్పిం చాలని ఈసీ కోరింది.ఫలితాల ప్రకటన తర్వాత జరిగే హింసను నియంత్రించడానికి 25 సిఏపీఎఫ్ కంపెనీలను కౌంటింగ్ తర్వాత 15 రోజులు పాటు కావాలని ఏపీ ప్రభుత్వం అడగగా.. ఈసీ కేంద్ర హోం శాఖకు ఆదేశాలు జారీ చేసింది.ఎన్నికల తర్వాత జరిగిన హింసాకాండపై భౌతికంగా హాజ రయ్యి వివరణ ఇవ్వాలని కేంద్ర ఎన్నికల సంఘం ఏపీ సీఎస్, డీజీపీని ఆదేశించింది. దీంతో వారు ఈ సాయంత్రం కేంద్ర ఎన్నికల సంఘంతో భేటీ అయ్యారు. భేటీ అనంతరం ఏపీ పోలీస్ అధికారులపై ఉక్కుపాదం మోపింది ఈసీ.

## ఢిల్లీ హైకోర్టులో కవిత లిక్కర్ కేసు విచారణ

### సిబిఐకి నోటీసులు జారీ చేసిన హైకోర్టు



న్యూఢిల్లీ,మే16 (ప్రజా మంటలు): ఢిల్లీ లిక్కర్ పాలసీకి సంబంధించిన సీబీఐ కేసులో బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కవిత దాఖలు చేసిన పిటిషన్‌పై ఢిల్లీ హైకోర్టులో గురువారం విచారణ జరిగింది. సీబీఐ కేసులో తన అరెస్ట్‌ను వ్యతిరేకిస్తూ, బెయిల్ మంజూరు చేయాలని కోరుతూ ఈ పిటిషన్ వేశారు. దీనిపై విచారణ చేపట్టిన జస్టిస్ స్వర్ణకాంత శర్మ ధర్మాసనం.. సీబీఐకి నోటీసులు జారీ చేసింది. తదుపరి విచారణ మే24 వాయిదా వేసింది.

## నవీన్ నాయకత్వంలో వెనకబడ్డ ఒడిషా

### భువనేశ్వర్‌లో మల్లికార్జున ఖర్గే




భువనేశ్వర్,మే16 (ప్రజా మంటలు): బిజెపి, బిజెడిల వల్ల ఒడిశా అన్ని రంగాల్లోనూ వెనుకబడిందని కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మల్లికార్జున ఖర్గే మండిపడ్డారు. భువనేశ్వర్‌లో గురువారం ఖర్గే విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ.. ' ఒడిశాలో 24 ఏళ్లుగా నవీన్ పట్నాయక్ సిఎంగా ఉన్నారు. ఆయన హయాంలో రాష్ట్రం అన్ని రంగాల్లో వెనుకబడింది. వెనుకబాటుతనానికి బిజెపి, బిజెడిలు బాధ్యత వహించాలి. ఈ రెండు పార్టీల బహిరంగ పోరు రాష్ట్రానికి నష్టం కలిగిస్తోంది. ఇక్కడి పరిస్థితులను చక్కదిద్దాలంటే.. రాష్ట్రంలోనూ, కేంద్రంలోనూ ప్రభుత్వాలను మార్చాలి' అని ఆయన పిలుపునిచ్చారు. ఇక సందర్భంగా ఒడిశా తమకెంతో కీలకమైన రాష్ట్రమని ఖర్గే అన్నారు. ఈ రాష్ట్రం నుంచే తమ పార్టీకి ఎంతోమంది నేతలు వచ్చారని, స్వతంత్ర పోరాటంలో పండిట్ జవహర్‌లాల్ నెహ్రూకు పట్నాయక్ నుంచి మద్దతు లభించిందని ఆయన గుర్తు చేసుకున్నారు.




## రైతు సమస్యలపై బిఆర్ఎస్ ఆందోళన

### రాష్ట్ర వ్యాప్తంగా నిరసనలు..ధర్నాలు

హైదరాబాద్, (ప్రజా మంటలు): ధాన్యం కొనుగోళ్లు, బోనస్ చెల్లింపులు, మద్దతు ధరలు, రుణమాఫీ తదితర అంశాల్లో బిఆర్ఎస్ అధినేత కెసిఆర్ పిలుపు మేరకు రాష్ట్రవ్యాప్తంగా బిఆర్ఎస్ నేతలు ఆందోళనలకు దిగారు. కాంగ్రెస్ ప్రభుత్వానికి వ్యతిరేకంగా ధర్నాలు చేపట్టారు. రాష్ట్ర ప్రభుత్వ పనితీరుపై రైతులు కన్నెర్రజేశారు. వ్యవసాయానికి కరెంటు, నీళ్లు ఇవ్వకుండా ఏడిపించిన ప్రభుత్వం ఇప్పుడు పండించిన వడ్లు కొనకుండా గోస పెడుతున్న తీరుపై అన్నదాతలు మండి పడుతున్నారు. కాంగ్రెస్ ప్రభుత్వ రైతాంగ వ్యతిరేక చర్యలకు నిరసనగా బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ పిలుపు మేరకు..గురువారం రాష్ట్ర వ్యాప్తంగా( అసెంబ్లీ నియోజకవర్గ కేంద్రాల్లో నిరసన కార్యక్రమాలు చేపట్టారు. రైతులు, బీఆర్ఎస్ శ్రేణులు నిరసన కార్యక్రమాల్లో స్వచ్ఛందంగా పాల్గొన్నారు. నల్లబ్యాడ్జీలు ధరించి ప్రభుత్వ కార్యాలయాలు, రహదారులపై ధర్నా చేపట్టారు.వడ్లకు రూ. 500ల బోనస్ ఇవ్వాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వ విధానాలకు వ్యతిరేకంగా నినాదాలు చేశారు. ప్రభుత్వ తీరు మారకుంటే ఆందోళన ఉధృతం చేస్తామని హెచ్చరించారు.

## కేజ్రీవాల్ రాజకీయ వ్యాఖ్యలపై ఇడి అభ్యంతరం


సుప్రీంలో వాదనలు వినిపించిన ఇడి7

బెయిల్ విషయంలో రాజీ లేదని సుప్రీం స్పష్టీకరణ 2లో..

## టెట్ హాల్‌టిక్కెట్లు విడుదల 2లో..

వెబ్‌సైట్లో అందుబాటులోకి తెచ్చిన అధికారులు

## ప్రజా నాడి




# తెలంగాణలో భారీ వర్షాలు

### నగరంలో ఉరుములతో దంచికొట్టిన వాన

### ఆదురుగాలుతో పలుచోట్ల విద్యుత్ అంతరాయం

హైదరాబాద్, (ప్రజా మంటలు): తెలంగాణలోని పలుచోట్ల భారీ వర్షాలు కురిసాయి. హైదరాబాద్ నగరంలో కుండపోత వర్షం కురిసింది. గురువారం సాయంత్రం హైదరాబాద్‌లో భారీ వర్షంతో వాతావరణం ఒక్కసారిగా మారిపోయింది. గచ్చిబౌలి, కూకట్‌పల్లి, నిజాంపేట్, హైదర్‌నగర్, బాచుపల్లి, బోయిన్‌పల్లి, మారేడుపల్లి, బేగంపేట్, ప్యారడైజ్, చిలకలగూడ, అల్వాల్, జవహర్‌నగర్, మల్కాజిగిరి, నేరేడ్‌మెట్, నాగారం, కుత్బుల్లాపూర్, చింతల్, షాపూర్‌నగర్, గాజులరామారం, సూరారం, బహదూర్‌పల్లి, షేక్‌పేట, రాయదుర్గం, పంజాగుట్ట, బోరబండ, రెహమత్‌నగర్, ఉప్పల్ తదితర ప్రాంతాల్లో ఈదురు గాలులతో కూడిన వర్షం కురుస్తోంది. రోడ్లపైకి వర్షపు నీరు చేరడంతో వాహనదారులు ఇబ్బందులు పడ్డారు.నగరంలోని పలు ప్రాంతాల్లో కుండపోత వర్షం కురుస్తోంది. ప్రధాన రహదారులు జలమయమయ్యాయి. సంగారెడ్డి జిల్లా కేంద్రంలో ఏకధాటిగా బలమైన ఈదురు గాలులతో కూడిన వర్షానికి భారీ వృక్షాలు నేలకూలాయి. వర్షానికి జనజీవనం స్థంభించింది. పలు చోట్ల విద్యుత్ సరఫరాకు అంతరాయం ఏర్పడింది. మంచిర్యాల, భూపాలపల్లి, ములుగు, ఖమ్మం, నల్లగొండ, సూర్యాపేట, యాదాద్రి భువనగిరి, రంగారెడ్డి, వికారాబాద్,





మెదక్, వనపర్తి, నారాయణపేట, గద్వాల జిల్లాల్లోనూ వర్షం కురుస్తోంది. జీహెచ్ఎంసీ పరిధిలోని మణికొండ, పుప్పాలగూడ, నార్సింగి, కోకాపేట్, హిమాయత్ నగర్, బండ్లగూడ తదితర ప్రాంతాల్లో చిరుజల్లులు మొదలయ్యాయి. మరోవైపు, వచ్చే 5 రోజులపాటు రాష్ట్రంలోని పలుచోట్ల ఉరుములు, మెరుపులతో కూడిన తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు కురుస్తాయని హైదరాబాద్ వాతావరణ కేంద్రం వెల్లడించింది. గురువారం మంచిర్యాల, జయశంకర్ భూపాలపల్లి, ములుగు, ఖమ్మం, నల్గొండ, సూర్యాపేట,

మిగతా 2లో..

మొదటి పేజీ తరువాయి

# తెలంగాణ భారీ వర్షాలు

యాదాద్రి భువనగిరి, రంగారెడ్డి, వికారాబాద్, సంగారెడ్డి, మెదక్, వనపర్తి, నారాయణపేట, జోగులాంబ గద్వాల జిల్లాల్లో గంటకు 40 నుంచి 50 కి.మీల వేగంతో గాలులతోపాటు ఉరుములు, మెరుపులతో కూడిన భారీ వర్షాలు కురుస్తాయని తెలిపింది. ఈ ఐదు రోజుల పాటు ఆయా జిల్లాలకు వాతావరణ శాఖ యెల్లో హెచ్చరికలను జారీ చేసింది. బుధవారం తూర్పు విదర్భ దాని పరిసర ప్రాంతాలలో కొనసాగిన ఆవర్తనం గురువారం మధ్యప్రదేశ్ నైరుతి ప్రాంతాలలో సగటు సముద్ర మట్టానికి 0.9 కిలో మీటర్ల ఎత్తులో కేంద్రీకృతమై ఉన్నట్లు పేర్కొంది. రాష్ట్రంలోకి క్రింది స్థాయి గాలులు ప్రధానంగా ఆగ్నేయ దిశ నుంచి వీస్తున్నట్లు పేర్కొంది.

## టెట్ హాల్‌టిక్కెట్లు విడుదల

హైదరాబాద్,మే16 (ప్రజా మంటలు):

తెలంగాణ ఉపాధ్యాయ అర్హత పరీక్ష హాల్‌టికెట్లు విడుదలయ్యాయి. ఇటీవల ప్రకటించిన షెడ్యూల్ ప్రకారం.. మే 20 నుంచి జూన్ 2వరకు వివిధ తేదీల్లో జరిగే ఈ పరీక్షల హాల్‌టికెట్లను అధికారులు అందుబాటులోకి తీసుకొచ్చారు. బుధవారమే హాల్‌టికెట్లను విడుదల చేస్తారని అభ్యర్థులు ఎదురుచూసినప్పటికీ.. మే 16న విడుదల చేస్తామని పేర్కొన్న అధికారులు గురువారం సాయంత్రం వెబ్‌సైట్‌లో ఉంచారు. అభ్యర్థులు తమ జర్నల్ నంబర్, పుట్టిన తేదీ వివరాలు ఎంటర్ చేసి హాల్‌టికెట్లను డౌన్‌లోడ్ చేసుకోవచ్చు. టెట్ కోసం 2,83,441 మంది దరఖాస్తులు చేసుకున్నారు. మే 20 నుంచి జరిగే ఈ పరీక్షలు ఉదయం 9 గంటల నుంచి 11.30 గంటల వరకు; అలాగే, మధ్యాహ్నం 2 గంటల నుంచి సాయంత్రం 4.30 గంటల వరకు రెండు సెషన్లలో జరగనున్నాయి. షెడ్యూల్ ప్రకారం టెట్ ఫలితాలు జూన్ 12న విడుదలయ్యే అవకాశం ఉంది. అభ్యర్థులకు ఏవైనా సాంకేతిక ఇబ్బందులు ఎదురైతే 7032901383 నంబర్‌కు సంప్రదించవచ్చని విద్యాశాఖ అధికారులు సూచించారు.

## సీఏఏపై అసత్య ప్రచారం.. ప్రతిపక్షాలపై మోదీ ఫైర్

దేశంలో చాలా ఏళ్లుగా శరణార్థులు ఇక్కడ జీవిస్తున్నారు. ఆ బాధితులకు కేంద్రం సీఏఏ ద్వారా పౌరస్వతం కల్పిస్తోంది. కానీ, ఎస్పీ, హస్తం పార్టీ ఈ చట్టంపై అసత్యాలు ప్రచారం చేస్తున్నాయి. ఉత్తరప్రదేశ్‌తో పాటు దేశవ్యాప్తంగా అల్లర్లు సృష్టించేందుకు ప్రయత్నిస్తున్నాయి" అని ప్రధాని దుయ్యబట్టారు. యూపీలోని అజంగఢ్‌లో ఏర్పాటు చేసిన ఎన్నికల ప్రచారంలో పాల్గొన్న మోదీ ప్రతిపక్షాలపై విరుచుకుపడ్డారు.

**భారత మాజీ సైన్యాధికారి మృతిపై ఐరాస క్షమాపణలు**

**అలా ఎన్నటికీ జరగదు..**

అధికారం సాధిస్తే సీఏఏను రద్దు చేసేందుకు ఇండియా కూటమి యోచిస్తోంది. కానీ, అది ఎన్నటికీ జరగదు. ఈ చట్టాన్ని తొలగించడం అసాధ్యం. వారంతా మోసగాళ్లు (ప్రతిపక్ష నేతలను ఉద్దేశిస్తూ). మతోన్మాద మంటల్లో దేశం కాలిపోయేలా చేసేందుకు ప్రయత్నిస్తున్నారు"అని మోదీ ప్రతిపక్షాలపై పరోక్షంగా తీవ్ర విమర్శలు గుప్పించారు. కాగా.. సీఏఏ చట్టం ప్రకారం.. పాకిస్థాన్, బంగ్లాదేశ్, అఫ్గానిస్థాన్‌ల నుంచి వలస వచ్చిన ముస్లిమేతర శరణార్థుల వద్ద తగిన పత్రాలు లేకపోయినా వారికి సత్వరమే భారత పౌరసత్వాన్ని ఇచ్చేలా కేంద్ర ప్రభుత్వం నిబంధనల్ని రూపొందించిన సంగతి తెలిసిందే. 2014 డిసెంబరు 31 కంటే ముందు ఈ మూడు దేశాల నుంచి భారత్‌కు వచ్చిన హిందువులు, క్రైస్తవులు, సిక్కులు, జైనులు, బౌద్ధులు, పార్సీలకు ఇవి వర్తిస్తాయి.

## రాష్ట్ర ఆదాయం పెంచాలి

సంవత్సరంలో ఎన్నికల సీజన్‌లో మద్యం అమ్మకాలు, విక్రయాలు ఎకువగా జరిగినా.. లక్ష్యానికి అనుగుణంగా ఆదాయం పెరగకపోవటానికి కారణాలపై ముఖ్యమంత్రి ఆరా తీశారు. సామాన్యులకు, చిన్నచిన్న నిర్మాణాలకు ఇసుక కొరత రాకుండా చూడాలని చెప్పారు. ఇసుక ద్వారా వచ్చే ఆదాయం పెరగాలంటే అక్రమ రవాణాను, లీకేజీలను అరికట్టాలని ఆదేశించారు. సమావేశంలో మంత్రులు పొంగులేటి, జూపల్లి కృష్ణారావు తదితరులు పాల్గొన్నారు.

# కేజ్రీవాల్ రాజకీయ వ్యాఖ్యలపై ఇడి అభ్యంతరం

### సుప్రీంలో వాదనలు వినిపించిన ఇడి

### బెయిల్ విషయంలో రాజీ లేదని సుప్రీం స్పష్టీకరణ

న్యూఢిల్లీ, (ప్రజా మంటలు):



లోక్‌సభ ఎన్నికల్లో 'ఇండియా' బ్లాక్ గెలిస్తే జూన్ 2వ తేదీన తిరిగి తాను జైలుకెళ్లాల్సిన అవసరం ఉండదని ఢిల్లీ సిఎం అరవింద్ కేజ్రీవాల్ సోమవారం జరిగిన ఎన్నికల ప్రచారంలో అన్నారు. అయితే అరవింద్ కేజ్రీవాల్ ప్రసంగంపై ఇడి అభ్యంతరం వ్యక్తం చేసింది. ఈ మేరకు సుప్రీంకోర్టులో ఇడి పిటిషన్ దాఖలు చేసింది. ఇడి తరపున సొలిసిటర్ జనరల్ తుషార్ మెహతా వాదనలు వినిపించారు. ఈ పిటిషన్‌పై సుప్రీంకోర్టు గురువారం విచారణ జరిపింది. ఈ సందర్భంగా అరవింద్ కేజ్రీవాల్ వ్యాఖ్యలపై 'అది ఆయన వ్యక్తిగత అభిప్రాయం.. దీనిపై మేం ఏమీ చెప్పలేం' అని సుప్రీం ధర్మాసనం తెలిపింది. కేజ్రీవాల్ మధ్యంతర బెయిల్‌ను రద్దు చేసి, ఆయన్ని జైలు పంపాలన్న అభ్యర్థనను కోర్టు తిరస్కరించింది. కాగా, కేజ్రీవాల్ ఎప్పుడు కోర్టులో లొంగిపోవాలో తమ ఆదేశాల్లో స్పష్టంగా ఉందని, ఇది సుప్రీంకోర్టు ఆదేశమని అత్యున్నత న్యాయస్థానం పేర్కొంది. చట్టపాలన ఆధారంగానే ఉంటుందని, తాము ఎవరికీ మినహాయింపు ఇవ్వలేదని.. అదంతా కేజ్రీవాల్ ఊహేనని.. ఇందులో మాట్లాడడానికి ఏమీ లేదని సుప్రీంకోర్టు స్పష్టం చేసింది. అరవింద్ కేజ్రీవాల్‌కు బెయిల్ మంజూరు చేయడంపై హోంమంత్రి అమిత్‌షా చేసిన వ్యాఖ్యలను అభిషేక్ మను సింఘ్వీ ధర్మాసనం ఎదుట ప్రస్తావించారు. ఢిల్లీ ఎక్సైజ్ పాలసీ కుంభకోణానికి సంబంధించిన మనీలాండరింగ్ కేసులో కేజ్రీవాల్‌కు సుప్రీంకోర్టు మే 10న మధ్యంతర బెయిల్ మంజూరు చేసింది. జూన్ 2న లొంగిపోవాలని కోర్టు ఆదేశించింది.ఢిల్లీ మద్యం కుంభకోణం కేసులో ముఖ్యమంత్రి అరవింద్ కేజ్రీవాల్ అరెస్టును సవాలు చేస్తూ దాఖలైన పిటిషన్‌పై గురువారం సుప్రీంకోర్టులో విచారణ జరుగుతోంది. జస్టిస్ సంజీవ్ ఖన్నా, జస్టిస్ దీపాంకర్ దత్తాలతో కూడిన ధర్మాసనం ఈ కేసును విచారిస్తోంది. విచారణ సందర్భంగా కేజ్రీవాల్ తరఫు న్యాయవాది అభిషేక్ మను సింఘ్వీ మాట్లాడుతూ.. ఢిల్లీ సీఎంను అరెస్టు చేయడం సబబు కాదన్నారు. అతని రిమాండ్ కూడా సరైనది కాదని పేర్కొన్నారు. అయితే కేజ్రీవాల్ అరెస్ట్‌లో ఎలాంటి ప్రక్రియ ఉల్లంఘన జరగలేదని ఈడీ తరఫున అదనపు సొలిసిటర్ జనరల్ ఎస్వీ రాజు తెలిపారు. దీనిపై సుప్రీంకోర్టు సొలిసిటర్ జనరల్‌ను కోరుతూ పిటిషన్ విచారణకు యోగ్యమైనదా లేదా అనే అంశంపై చర్చించాలని కోరింది. ఈ కేసులో సెక్షన్ 19ని ఉల్లంఘిస్తే కోర్టు జోక్యం చేసుకోవచ్చని కోర్టు పేర్కొంది. ఈ విషయమై గతంలో ఆయన పిటిషన్ దాఖలు చేసినా అప్పట్లో వినలేదు. ఎన్నికల సమావేశాల్లో కేజ్రీవాల్ ప్రకటనను ఈడీ వ్యతిరేకించింది. విచారణ సందర్భంగా కోర్టు ముందు కేజ్రీవాల్ చేసిన ప్రకటనను ప్రస్తావిస్తూ.. ప్రజలు ఆమ్ ఆద్మీ పార్టీకి ఓటు వేస్తే జూన్ 2న జైలుకు వెళ్లనని కేజ్రీవాల్ తన సమావేశాల్లో చెబుతున్నారని ఈడీ పేర్కొంది. దీనిపై జస్టిస్ ఖన్నా మాట్లాడుతూ.. మా ఉత్తర్వు స్పష్టంగా ఉందన్నారు. 'కేజ్రీవాల్‌కు ఎప్పటి వరకు ఉపశమనం లభిస్తుందో మేము మధ్యంతర బెయిల్ గడువును నిర్ణయించాము. మా ఆర్డర్ స్పష్టంగా ఉంది. ఎవరు ఏం మాట్లాడుతున్నారో అనే అంశంపై ఎలాంటి ఆందోళన లేదు. చట్టపరమైన సమస్యలపై మాత్రమే చర్చను ఉంచితే మంచిది.' అని స్పష్టం చేశారు.సాక్ష్యాలను అంచనా వేయడానికి అతను న్యాయపరమైన అధికారాలను ఉపయోగించకూడదు. ఒకరి ఫిర్యాదుపై అరెస్టు చేస్తే, సీఆర్పీసీ ఆధారంగా అరెస్టు చేస్తామన్నారు.



# ముందే రానున్న నైరుతి రుతుపవనాలు

### మే31న కేరళను తాకనున్న తొలకరి

### ఐఎండి ప్రకటనతో అన్నదాతల్లో ఆనందం

హైదరాబాద్,మే16 (ప్రజా మంటలు):

మూడేళ్లుగా తీవ్ర వర్షాభావ పరిస్థితులతో అల్లాడుతున్న రైతన్నలకు వాతావరణశాఖ శుభవార్త అందజేసింది. ఈ ఏడాది జూన్ కన్నా ముందుగానే నైరుతి రుతుపవనాలు కేరళను తాకే అవకాశం ఉంది. మే 31నే నైరుతి రుతుపవనాలు రానున్నట్లు వాతావరణ శాఖ వెల్లడించింది..వాతావరణశాఖ అంచనాల ప్రకారం ఈ ఏడాది సాధారణం కన్నా ఎక్కువ వర్షపాతం నమోదయ్యే అవకాశం ఉన్నట్లు తెలిపింది. రుతుపవనాల సీజన్‌లో 106 శాతం వర్షపాతం నమోదు కావచ్చని అంచనా వేసింది. ఆగస్టు- సెప్టెంబరు నాటికి ఎక్కువ వర్షపాతం నమోదు కావచ్చని వెల్లడించింది. వాయవ్య, తూర్పు, ఈశాన్య రాష్ట్రాల్లోని కొన్ని ప్రాంతాలు మినహా దేశంలోని చాలా ప్రాంతాల్లో సాధారణం కంటే ఎక్కువ వర్షపాతం నమోదయ్యే అవకాశం ఉందని ఐఎండీ పేర్కొంది. గతేడాది నైరుతి రుతుపవనాలు రాక ఆలస్యం కావడంతోపాటు..దేశంలోనూ వివిధ ప్రాంతాలకు ఆలస్యంగా విస్తరించడంతో తొలకరి జల్లుల కోసం రైతులు కళ్లు కాయలు కాసే వరకు ఎదురు చూశారు. పైగా నైరుతి రుతుపవనాల ప్రభావం కూడా తొలినాళ్లలో పెద్దగా లేకపోవడంతో రైతులు తీవ్రంగా నష్టపోయారు. మండుతున్న ఎండాకాలం ప్రజలందరికీ వాతావరణశాఖ చల్లటి కబురు పంపింది. ఈనెల 31నే నైరుతి రుతుపవనాలు కేరళను తాకే అవకాశం ఉన్నట్లు వెల్లడించింది. మూడేళ్లుగా తీవ్ర వర్షాభావ పరిస్థితులతో రైతులు నష్టపోయారు. వర్షాలు లేక జలాశయాలన్నీ ఖాళీ అయ్యాయి. రుతుపవనాలు రాకతో విస్తరంగా వర్షాలు కురవనున్నాయి. సరైన సమయంలో రుతుపవనాలు పలకరిస్తే....సకాలంలో పంటలు వేయడం వల్ల ఆ తర్వాత వచ్చే తుపాన్‌లు, వరదల నుంచి పంటను కాపాడుకునే అవకాశం ఉంది. వాతావరణశాఖ తెలిపిన చల్లని కబురుతో రైతుల ముఖంలో వెలుగులు నిండాయి. ఇప్పటికే పంటపొలాలను సిద్ధం చేసుకుని వర్షాల కోసం ఎదురుచూస్తున్నారు. మనదేశంలో నైరుతి రుతుపవనాల వల్లే విస్తరంగా వర్షాలు కురుస్తాయి. వర్షాధార పంటలకూ ఇవే ఆధారం. దేశంలో జూన్, జులై నెలలో పడే వర్షాలే అత్యంత కీలకం. సాధారణంగా నైరుతి రుతుపవనాలు కొంచెం అటు, ఇటుగా జూన్ తొలివారంలోనే దేశంలోకి ప్రవేశిస్తాయి. గతేడాది జూన్ 8న రాగా...ఈసారి వారం రోజులు ముందుగానే పలకరించనున్నాయి. ఒకసారి కేరళలోకి ప్రవేశించిన తర్వాత వారం పదిరోజుల్లోనే దేశవ్యాప్తంగా విస్తరిస్తాయి. తెలంగాణ ఏపీ భూభాగంపైకి విస్తరించి సమృద్ధిగా వర్షాలు కురిపిస్తాయి. కొన్ని చిరుజల్లులు కురిపించడంతో ఆశగా పంటలు వేసి ఆకాశం వైపు ఎదురుచూడటమే పనైపోయింది. వేసిన పంటలు పూర్తిగా ఎండిపోయాయి. రైతులు ఆ పంటలను దున్ని మళ్లీ నాటుకోవాల్సి వచ్చింది. వర్షాధార పంటలపైనే ఆధారపడే తెలుగు రాష్ట్రాల ప్రజలకు నైరుతి రుతుపవనాల రాక ఎంతో కీలకం. అనుకున్న సమయం కన్నా ఆలస్యం కావడం వల్ల తొలినాళ్లలో వర్షాలు లేక ఇబ్బందిపడిన రైతులు... ఆ తర్వాత పంటలు చేతికొచ్చే సమయంలో కుంభవృష్టితో మరోసారి నష్టపోయారు. ఈసారి సకాలంలో వర్షాలు కురుస్తాయన్న వాతావరణశాఖ కబురుతో రైతుల్లో మళ్లీ ఆశలు చిగురించాయి. అదునులోనే పంటలు వేసేందుకు సిద్ధమవుతున్నారు. గతేడాది మిగిల్చిన పంట నష్టాలను సైతం ఈసారి పూడ్చుకోవాలని వరుణ దేవుడిని వేడుకుంటున్నారు.

పులివర్తి నానిపై హత్యాయత్నం కేసు

## భానుకుమార్‌రెడ్డి, గణపతిరెడ్డితోపాటు 11 మందిఅరెస్టు

### 14 రోజులు రిమాండ్ విధించిన కోర్టు

తిరుపతి,మే16 (ప్రజా మంటలు):

చంద్రగిరి తెలుగుదేశం అభ్యర్థి పులివర్తి నానిపై హత్యాయత్నం కేసులో పోలీసులు ప్రధాన నిందితులు భానుకుమార్‌రెడ్డి, గణపతిరెడ్డితోపాటు మరో 11 మందిని పోలీసులు అరెస్టు చేశారు. 13 మందికి తిరుపతి ఏడీజే కోర్టు 14 రోజులు రిమాండ్ విధించింది. నిందితులందర్నీ చిత్తూరు సబ్ జైలుకు పోలీసులు తరలించారు. 150 మందికి పైగా రాడ్లు, సుత్తులతో దాడి చేశారు. ఓ బండరాయి నాని ఛాతికి బలంగా తగిలింది. ప్రాణాపాయం నుంచి పులివర్తి నాని త్రుటిలో తప్పించుకోగా అడ్డుకున్న గన్‌మెన్ ధరణిపైనా దాడి జరిగింది. దీంతో ఆయన ఆత్మరక్షణ కోసం గాల్లోకి కాల్పులు జరిపారు.

పోలింగ్ జరిగిన మరుసటి రోజు పద్మావతి మహిళా వర్సిటీలో స్టాం÷-రగ్ రూమ్ పరిశీలనకు వెళ్లిన నానిపై వైఎస్సార్సీపీ నాయకులు దాడి చేశారు. మారణాయుధాలతో దాడి చేశారు. ప్రాణాపాయం నుంచి పులివర్తి నాని తప్పించుకున్నారు. నాని భద్రతా సిబ్బందికి తీవ్ర గాయాలయ్యాయి. కారు ధ్వంసమైంది. ఈ ఘటనలో పోలీసుల పూర్తి స్థాయి నిర్లక్ష్యం ఉందని విమర్శలు వచ్చాయి. దాడి ఘటన తర్వాత కూడా ఎవర్నీ అరెస్టు చేయకపోవడంతో విమర్శలు వచ్చాయి. తాను ఈవీఎం స్ట్రాంగ్ రూముల పరిశీలనకు వెళుతున్న సమాచారం రిటర్నింగ్ అధికారికి మాత్రమే తెలియజేశానని పులివర్తి నాని చెప్పారు. రిటర్నింగ్ అధికారి తన రాక గురించి అధికార పార్టీకి సమాచారం ఇచ్చారని.. ముందస్తు ప్రణాళిక లేకుండా దాడి జరిగే అవకాశం లేదని పులివర్తి నాని ఆరోపిస్తున్నారు. రిటర్నింగ్ అధికారితో పాటు కొందరు పోలీసు అధికారులు చెవిరెడ్డి భాస్కర్ రెడ్డికి తొత్తులుగా వ్యవహరించడంతోనే తనపై దాడి జరిగిందని స్పష్టం చేశారు. రిటర్నింగ్ అధికారిపై తమకు నమ్మకం లేదని కేంద్ర ఎన్నికల సంఘానికి ఫిర్యాదు చేస్తానని పులివర్తి నాని ప్రకటించారు. పోలింగ్ తర్వాత ఏపీలో పెరిగిపోయిన హింస దేశవ్యాప్తంగా చర్చనయాంశం అవుతోంది. తెలుగుదేశం పార్టీ నేతలు, కార్యకర్తలపై దాడులు పెరిగాయి. స్వయంగా అభ్యర్థిగా ఈవీఎంలు భద్రపరిచిన చోట దాడులు జరగడం సంచలనంగా మారింది. పోలీసులు నిందితుల్ని అరెస్టు చేయలేకపోవడంతో సీఎస్, డీజీపీలను ఎన్నికల సంఘం ఢిల్లీ పిలిపించింది. వారు ఢిల్లీలో ఉండగానే అరెస్టులు చేయడం సంచలనంగా మారింది.

## లంచాలకు మరిగిన అధికారులు

### ఎసిబికి పట్టుబడ్డ అవినీతి చేపలు

హైదరాబాద్,మే16 (ప్రజా మంటలు):



తెలంగాణలో వేర్వేరు చోట్ల ఒకేరోజు ముగ్గురు అధికారులు లంచం తీసుకుంటూ ఏసీబీకి పట్టుబడ్డారు. భద్రాద్రి జిల్లా అశ్వారావుపేట ట్రాన్స్‌కో ఏఈ శరత్‌కుమార్ రైతుకు ట్రాన్స్‌ఫార్మర్ మంజూరు చేసేందుకు రూ.లక్ష లంచం అడిగాడు. ఆ మొత్తాన్ని తీసుకుంటుండగా అవినీతినిరోధక శాఖ (ంఅః) అధికారులు రెడ్ హ్యాండెడ్‌గా పట్టుకున్నారు. అలాగే, మెదక్ జిల్లా నర్సాపూర్ మండల వ్యవసాయశాఖ అధికారి అనిల్ కుమార్ ఏసీబీ వలకు చిక్కాడు. ఆగ్రో ఏజెన్సీ దుకాణం కోసం అనుమతికి రూ. 30వేలు లంచం తీసుకుంటుండగా అధికారులు అరెస్ట్ చేశారు. నల్గొండ జిల్లా చింతపల్లిలో విద్యుత్‌శాఖ ఉద్యోగి వేణు బోరుకు విద్యుత్ కనెక్షన్ ఇచ్చేందుకు రూ. 50వేలు డిమాండ్ చేశాడు. తొలి విడతగా రూ. 20వేలు లంచం తీసుకున్నాడు. సమాచారం అందుకున్న ఏసీబీ అధికారులు అతడిని పక్కా వ్యూహంతో పట్టుకున్నారు.

# థియేటర్ల మూసివేత వ్యక్తిగత నిర్ణయం

### ఐపిఎల్, ఎన్నికల కారణంగా ప్రేక్షకులు కరువు

### తెలుగు చలన చిత్ర నిర్మాతల మండలి వెల్లడి

హైదరాబాద్,మే16 (ప్రజా మంటలు):



ఓ అసోసియేషన్ తీసుకున్న నిర్ణయం వల్లే థియేటర్లలో ప్రస్తుతం సినిమాలు ప్రదర్శితం కావడం లేదని వస్తున్న వార్తలను టీఎఫ్‌పీసీ తెలుగు చలన చిత్ర నిర్మాతల మండలి ఖండించింది. అది థియేటర్ల యజమానుల వ్యక్తిగతమని పేర్కొంది. ఈమేరకు టీఎఫ్‌పీసీ సెక్రటరీ టి.ప్రసన్నకుమార్ ఓ ప్రకటన విడుదల చేశారు.'గుంటూరు సహా ఆంధ్రాలోని పలువురు సినిమా థియేటర్ల యజమానులు కొన్ని నెలలుగా తగిన ఆదాయం పొందలేకపోతున్నారని, దీంతో డిజిటల్ ప్రొవైడర్లకు ఛార్జీలు చెల్లించలేకపోతున్నారన్న కారణాన్ని చూపుతూ సినిమా ప్రదర్శనలు నిలిపివేసినట్టు మా దృష్టికి వచ్చింది. తెలంగాణలోనూ కొందరు థియేటర్ల యజమానులు.. ఆశించిన స్థాయిలో ప్రేక్షకులు రావడం లేదని ఈ నిర్ణయం తీసుకున్నారని తెలిసింది. ఎన్నికలు, ఐపీఎల్ కారణంగా ఈ పరిస్థితి నెలకొంది. ఓ అసోసియేషన్ వల్లే థియేటర్లు మూతపడ్డాయంటూ వస్తున్న వార్తలను మేం ఖండిస్తున్నాం"సినిమా థియేటర్ యజమానులుగానీ, మరే ఇతర అసోసియేషన్‌గానీ అపెక్స్ బాడీలకు (తెలుగు చలన చిత్ర వాణిజ్య మండలి, తెలంగాణ రాష్ట్ర చలన చిత్ర వాణిజ్య మండలి, తెలుగు చలన చిత్ర నిర్మాతల మండలి) ఎలాంటి నోటీసు ఇవ్వలేదు. కాబట్టి 'థియేటర్లు బంద్' అనే ప్రచారంలో నిజం లేదు. మా సంస్థలు తెలుగు చలనచిత్ర పరిశ్రమ అభివృద్ధికి ఎప్పుడూ కృషి చేస్తాయి' అని ప్రకటనలో పేర్కొన్నారు. తెలంగాణలోని సింగిల్ స్క్రీన్ థియేటర్ యాజమాన్యాలు బుధవారం నుంచి పది రోజులపాటు ప్రదర్శనల్ని రద్దు చేస్తున్నట్టు ప్రకటించిన సంగతి తెలిసిందే

# భారీ వర్షంలో పొంగిన నాలాలు

### పలు చోట్ల కొట్టుకు పోయిన వాహనాలు

### వరదనీరు చేరడంతో పలుచోట్ల తీవ్ర ఇక్కట్లు

### మలక్‌పేట అండర్ పాస్ వద్ద భారీగా వరదనీరు

హైదరాబాద్,మే16 (ప్రజా మంటలు):







హైదరాబాద్ వ్యాప్తంగా గురువారం భారీ వర్షం కురిసింది. పలుప్రాంతాల్లో రోడ్లపై వరదనీరు నిలవగా.. అనేక చోట్ల ట్రాఫిక్ జామ్ అయింది. దీంతో వాహనదారులు తీవ్ర ఇబ్బందులు పడ్డారు. నాలాలు పొంగడంతో వాహనాలు కొట్టుకు పోయాయి. పలు ప్రాంతాల్లో మూసీ నాలాలు పొగాయిన జిహెచ్ఎంసి అత్యవసర బృందాలు రంగం లోకి దిగాయి. మాదాపూర్, గచ్చిబౌలి, తదితర ప్రాంతాల్లో కార్యాలయాల నుంచి ఐటీ ఉద్యోగులంతా ఒకేసారి రావడం తో ట్రాఫిక్ భారీగా స్తంభించిపోయింది. రోడ్లపై పలుచోట్ల మోకాలి లోతు వరకు నీరు చేరడంతో వాహనాల రాకపోకలకు అంత రాయం ఏర్పడింది. సైబర్ టవర్స్ వద్ద వరదనీరు చేరడంతో ప్రయాణికులు ఇబ్బం దులు పడ్డారు. మాదాపూర్ నుంచి కేపీహెచ్‌బీ వైపు వెళ్లే మార్గంలో ట్రాఫిక్ స్తంభించగా.. మైండ్ స్పేస్ నుంచి ఐకియా మార్గంలో వాహనాలు మెల్లగా కదిలాయి. మాదాపూర్ నెక్టార్ గా÷-డ్గ÷న్, శిల్పారామం సైబర్ గేట్‌వే రోడ్లపై వరదనీరు చేరింది. మలక్‌పేట రైల్వే బ్రిడ్జి కింద వరదనీరు భారీగా చేరింది. రైల్వే అండర్ పాస్ కింద నీరు చేరడంతో రాకపోకలు నిలిచాయి. దిల్‌సుఖ్‌నగర్ -కోఠి మార్గంలో వాహనాలు రాకపోకలు నెమ్మదిగా సాగుతున్నాయి. మలక్‌పేట రైల్వే బ్రిడ్జికి ఇరువైపులా భారీగా వాహనాలు నిలిచిపోయాయి. కోఠి, చాదర్‌ఘాట్, మలక్‌పేట ప్రాంతాల్లో భారీగా ట్రాఫిక్ జామ్ అయింది. సాయంత్రం వర్షం తెరిపిచ్చినప్పటికీ.. రాత్రికి వడగళ్లతో వర్షం కురిసే అవకాశం ఉందని వాతావరణశాఖ హెచ్చరించింది. నగరంలో భారీ వర్షం కురువడంతో వరదలతో హైదరాబాద్ రోడ్లు జలమయమయ్యాయి. బంజారాహిల్స్ రోడ్ నం.9లో నాలాపై రోడ్డు కుంగిపోయింది. దీంతో రాకపోకలకు అంతరాయం ఏర్పడింది. ఉదయ్‌నగర్‌లో నాలా పైకప్పు కూలింది. వరద నీటిలో పలు ద్విచక్రవాహనాలు కొట్టుకుపోయాయి. నాలా కూలిన ప్రాంతాల్ని మేయర్ విజయలక్ష్మి పరిశీలించారు. ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేయాలని అధికారులను ఆదేశించారు. మరోవైపు బల్కంపేట రైల్వే అండర్‌పాస్ కింద వరదనీటిలో కారు మునిగిపోయింది. రాత్రి వేళ పలు చోట్ల వడగళ్ల వాన పడుతుందని వాతావరణశాఖ హెచ్చరికలు జారీ చేసింది. తెలంగాణలో భారీ వర్షాలు పడుతున్న నేపథ్యంలో అధికారులతో సీఎం రేవంత్‌రెడ్డి మాట్లాడారు. వర్షం కురుస్తున్న ప్రాంతాల్లో అధికారులు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ప్రజలు ఇబ్బంది పడకుండా వెంటనే చర్యలు చేపట్టాలని ఆదేశించారు. జీహెచ్ఎంసీ ఇంజినీర్లతో కమిషనర్ రోనాల్డ్ రాస్ సమీక్ష నిర్వహించారు. వర్షాల నేపథ్యంలో ప్రజల నుంచి వచ్చే ఫిర్యాదులను వెంటనే పరిష్కరించాలని ఆదేశించారు. ఉద్యోగులు కార్యాలయాల నుంచి ఆలస్యంగా వెళ్లాలని కమిషనర్ సూచించారు. అత్యవసరం అయితేనే ప్రజలు ఇళ్ల నుంచి బయటకు రావాలని చెప్పారు.

# వరంగల్ సీటుపై ఎవరి అంచనాలు వారివే

## గెలుపు తమదే అన్న ధీమాలో నేతలు - ఇవిఎంలలో నిక్షిప్తం అయిన భవిష్యత్





**వరంగల్,మే 16 (ప్రజా మంటలు) :** వరంగల్ రిజర్వుడు లోక్‌సభ స్థానం నుంచి పోటీలో ఉన్న ముగ్గురూ కొత్త అబ్యర్థులే. వీరి భవితవ్యం జూన్ నాలుగున తేలనుంది. ఎవరు గెలుస్తారన్న దానిపై జోరుగా ఊహాగానాలు సాగుతున్నాయి. మొన్నటి ఎన్నికల్లో 64.08 పోలింగ్ శాతం నమోదు అయ్యింది. ఇక బరిలో ఉన్న ముగ్గురు అభ్యర్థులు కూడా బిఆర్ఎస్ ఆశ్రమం నుంచి వచ్చినవారే కావడం విశేషం. కాంగ్రెస్ నుంచి కడియం కావ్య, బిఆర్ఎస్ నుంచి మారెపల్లి సుధీర్ కుమార్, బిజెపి నుంచి మాజీ ఎమ్మెల్యే ఆరూరి రమేశ్‌లు పోటీపడ్డారు. వీరు ముగ్గురు కూడా బిఆర్ఎస్ నేతలు కావడం, ఎన్నికల ముందు కాంగ్రెస్, బిజెపిల్లో చేరి పోటీ చేయడంతో ఎన్నిక ఆసక్తిగా మారింది. మొత్తంగా సోమవారం పోలింగ్ ముగిసింది. దీంతో ఎవరికి వారు గెలుపుపై ధీమాగా ఉన్నారు. మోడీ ఛరిస్మాతో గెలుస్తున్నామని ఆరూరి రమేశ్ ధీమాగా ఉన్నారు. అధికార్ కాంగ్రెస్ అభ్యర్థి కావ్య కూడా ఇదే ధీమాతో ఉన్నారు. కెసిఆర్ ఛరిష్మతో గెలుస్తానని సుధీర్ కుమార్ ధీమాగా ఉన్నారు. పోలింగ్‌కు సంబంధించి పాలకుర్తి, స్టేషన్‌ఘన్‌పూర్, వరంగల్‌తూర్పు, పశ్చిమ, వర్ధన్నపేట, భూపాలపల్లి అసెంబ్లీ సెగ్మెంట్ల ఈవీఎంలను ఎనుమాముల వ్యవసాయ మార్కెట్ పరిధిలోని స్టాం÷-రగ్ రూంల్లో భద్రపర్చినట్లు ఎన్నికల అధికారి, వరంగల్ కలెక్టర్ పి.ప్రావీణ్య తెలిపారు. మంగళవారం స్ట్రాంగ్‌రూంల వద్ద జనరల్ అబ్జర్వర్ బండారు స్వాగత్ రణ్వీర్ చంద్ ఆధ్వర్యంలో వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధుల సమక్షంలో ఏఆర్వోలతో కలిసి స్ట్రాంగ్ రూంలకు సీల్ వేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ ప్రావీణ్య మాట్లాడుతూ స్టాం÷-రగ్ రూముల్లో ఎన్నికల సామగ్రిని భద్రపర్చినట్లు తెలిపారు. వరంగల్ పార్లమెంట్ నియోజకవర్గ పరిధిలోని ఆయా అసెంబ్లీ సెగ్మెంట్లలో అతి ఎక్కువ, అతి తక్కువ పోలింగ్ జరిగిన కేంద్రాలు, ఈవీఎంలు, రిప్లేస్‌మెంట్ జరిగిన బూత్‌లను స్క్రూటినీ చేశామన్నారు. వరంగల్ పార్లమెంట్ సెగ్మెంట్ పరిధిలో 68.86 శాతం పోలింగ్ నమోదైందన్నారు. పోలింగ్ కేంద్రాల వారీగా నమోదైన శాతం కూడా వెల్లడిస్తామన్నారు. ప్రతి స్టాం÷-రగ్ రూంకు ఒక గార్డ్ ఉంటారని, వారితో లాగ్‌బుక్ నిర్వహిస్తామని, స్టాం÷-రగ్‌రూం ఆవరణలోకి ఎవరినీ అనుమతించబోమన్నారు. అభ్యర్థులు వారి తరఫున వచ్చే ఏజెంట్లకు ప్రత్యేక రూం ఏర్పాటు చేసి, స్టాం÷-రగ్‌రూంల సీసీ ఫుటేజీలను బిగ్ స్క్రీన్లపై ఏర్పాటు చేసి ప్రదర్శిస్తామన్నారు. అభ్యర్థులు వారి ఏజెంట్లు 24 గంటలు ఆ ఫుటేజీలను చూడొచ్చన్నారు. పోలీసుల సమక్షంలో ఇన్నర్ పెరిమీటర్ వరకు వారి పోలీస్ ఎస్కార్ట్‌తో పరిశీలించొచ్చన్నారు. వరంగల్ ఎనుమాముల వ్యవసాయ మార్కెట్ పరిధిలోని గోదాముల్లో ఎన్నికల సామగ్రిని భద్రపరిచేందుకు స్ట్రాంగ్ రూంలు ఏర్పాటు చేశారు. ఈ మేరకు మూడంచెల భద్రత ఏర్పాటు చేసినట్లు వరంగల్ పోలీస్ కమిషనర్ అంబర్ కిశోర్ ఝా తెలిపారు. ఆయన స్టాం÷-రగ్ రూంలను పరిశీలించారు. అనంతరం మరింత భద్రత కోసం తీసుకోవాల్సిన చర్యలపై సీపీ అధికారులతో సమీక్షించారు. మూడంచెల భద్రతతోపాటు ఇప్పటికే 144 సెక్షన్ అమలు చేస్తున్నట్లు ఆయన చెప్పారు. 24 గంటలూ సీసీ కెమెరాల పర్యవేక్షణ ఉంటుందన్నారు. వరంగల్ పార్లమెంటు నియోజకవర్గంలో అందరి సహకారంతోనే పోలింగ్ ప్రశాంతంగా జరిగినట్లు ఆర్వో ప్రావీణ్య తెలిపారు. ఎన్నికలు సజావుగా జరిగేందుకు సహకరించిన జిల్లా అధికార యంత్రాంగాన్ని ఆమె ఈ సందర్భంగా అభినందించారు. అలాగే, వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులు, ఎన్నికల సమాచారాన్ని ఎప్పటికప్పుడు ప్రచార మాధ్యమాల ద్వారా ప్రజలకు చేరవేసిన మీడియా ప్రతినిధులకు కృతజ్ఞతలు తెలిపారు.

# గొల్లపల్లి మండలంలోని గుంజపడుగులో పోలీసుల పహారా

**- గ్రామంలో తీవ్ర ఉద్రిక్త పరిస్థితులు - గుంజపడుగులో పోలీసు టికెటింగ్**
**- ప్రహరీ గోడ విషయంలో ఇరు కుటుంబాల మధ్య ఘర్షణ**



**గొల్లపల్లి (ప్రజా మంటలు) :** గొల్లపల్లి మండలం గుంజపడుగు గ్రామంలో ఇరు కుటుంబాల మధ్య జరిగిన చిన్న గొడవ, చిలికి చిలికి గాలివానగా మారి, పోలీసు పికెటింగ్ ఏర్పాటుకు దారితీసింది. రెండు కుటుంబాల మధ్య ఉన్న చిన్న ప్రహరీ గోడ విషయంలో తలెత్తిన వివాదం ఇరు! కుటుంబాల మధ్య ఘర్షణకు దారి తీసింది. దీంతో గ్రామంలో తీవ్ర ఉద్రిక్త పరిస్థితులు నెలకొనగా, ఘర్షణలను అదుపు చేసేందుకు పోలీసులు గ్రామంలో పీకేటింగ్ ఏర్పాటు చేశారు. రెండు కుటుంబాల మధ్య చోటు చేసుకున్న ఈ ఘంటకు బాధ్యులైన ఇరువర్గాలకు చెందిన పదిమందిపై కేసులు నమోదు చేసినట్లు ఎస్సై చిర్ర సతీష్ తెలిపారు ఈ సంఘటన బుధవారం మండలంలో తీవ్ర సంచలనం సృష్టించింది.

గొల్లపల్లి మండలం లోని గుంజపడుగు లో ఒక చిన్న విషయంలో జరిన గొడవ కారణంగా గ్రామంలో ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయి. ఎస్ఐ చిర్ర సతీష్ తెలిపిన వివరాల ప్రకారం, గుంజ పడుగు గ్రామానికి చెందిన కళ్లెం తిరుపతి, పస్తం శారదల కుటుంబాల మధ్య ఉన్న ప్రహరీ గోడకు సంబంధించి గత కొన్ని రోజులుగా గొడవలు జరుగుతున్నాయి. బుధవారం ఉదయం ఈ రెండు కుటుంబాల మధ్య జరిగిన గొడవ, మాట మాట పెరిగి తిరుపతి, శారదను అసభ్యంగా దూషించడంతో ఘర్షణకు దారితీసింది. బాధిత మహిళ కుటుంబ సభ్యులు విషయం తెలుసుకొని తిరుపతి ఇంటి వద్దకు వెళ్లగా,తిరుపతి కుటుంబసభ్యులు కలిసి గోడవపడ్డారు. అక్కడ రెండు వర్గాల వారు, ఒకరిపై ఒకరు కర్రలతో దాడి చేసుకున్నారు. ఈ ఘర్షణలో తిరుపతికి సంబంధించిన ఇల్లు ఇల్లును, బాధిత మహిళ కుటుంబ సభ్యులు పాక్షకంగా ధ్వంసం చేశారు. దీంతో కోపద్రిక్తులైన తిరుపతి కుటుంబ సభ్యులు శారద అన్నదమ్ములైన సమ్మయ్య, పోశయ్య పోసేలపై దాడి చేయగా తీవ్రంగా గాయపడ్డారు. గాయపడ్డ వారిని కుటుంబ సభ్యులు, స్థానికులు వైద్య చికిత్సల నిమిత్తం జగిత్యాల జిల్లా ప్రధాన ఆస్పత్రికి తరలించి, వైద్య చికిత్సలు అందజేస్తున్నారు.

సమాచారం తెలుసుకున్న ఎస్ఐ చిర్ర సతీష్, తన సిబ్బందితో కలిసి గ్రామాని సందర్శించి, ఇరు వర్గాలతో మాట్లాడి గొడవ తాత్కాలికంగా సద్దు మనిగేందుకు ప్రయత్నించారు. అయితే రెండు వర్గాలు తమ బంధుమిత్రులతో కలిసి మళ్ళీ, బాహ బహికి దిగడంతో, శాంతి భద్రతలను అదుపులోకి తేవడానికి పోలీస్ పికెటింగ్ ఏర్పాటు చేశారు. సంఘటన స్థలాన్ని ధర్మపురి సిఐ రామ నరసింహారెడ్డి పరిశీలించారు బాధితురాలు ఇచ్చిన ఫిర్యాదు మేరకు తిరుపతి, తిరుమలేష్, శ్రీకాంత్, తోపాటు ఇరు వర్గాల చెందిన మరో ఏడుగురి పై కేసు నమోదుచేసిదర్యాప్తుచేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

# నేతన్నల చావుకు కెటిఆర్ కారణం

**బకాయిలు విడుదల చేసి ఆదుకున్న సిఎం రేవంత్: వెలిచాల**

**హైదరాబాద్, మే16 (ప్రజా మంటలు) :** కేటీఆర్ అంటే కల్వకుంట్ల థర్డ్ క్లాస్ రామారావు అని కరీంనగర్ ఎంపీ అభ్యర్థి వెలిచాల రాజేందర్ రావు ఎద్దేవా చేశారు. కెటిఆర్ గురించి ఎంత తక్కువగా చెప్పుకుంటే అంత మంచిదన్నారు. గాంధీ భవన్ లో జరిగిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. కేసీఆర్ ,కేటీఆర్ పెద్ద అబద్దాల కోరులని మండ పడ్డారు. ఎన్నికలు కాక ముందే బీఆర్ఎస్ బీజేపీ తో కుమ్మక్కు అయ్యిందని ఆరోపించారు. నామా నాగేశ్వర్ రావు గెలిస్తే కేంద్ర మంత్రి అయితడని కేసీఆర్ ఎలా అన్నాడని ప్రశ్నించారు. దీన్ని బట్టి వాళ్ల ఫెవికాల్ బంధం బయటపడిందన్నారు. తాను, కేకే మహేందర్ రెడ్డి ఉద్యమం కోసం కష్ట పడ్డామన్నారు. కరీంనగర్‌లో బీఆర్ఎస్ కు రెండో స్థానం వస్తే తాను దేనికైనా సిద్ధమని, ఒకవేళ మూడో స్థానం వస్తే ఎమ్మెల్యే పదవికి రాజీనామా చేస్తావా అని కేటీఆర్ కు సవాల్ విసిరారు. నేతన్నల చావుకు కేటీఆర్ కారణమని ఆరోపించారు. కాంగ్రెస్ అధికారంలో కి రాగానే నేతన్నల బకాయిలను సీఎం రేవంత్ రెడ్డి విడుదల చేశారని తెలిపారు.

# రైతులకు సంకెళ్లు వేసిన ఘనుడు కెసిఆర్

**ఎమ్మెల్సీ మమేశ్ కుమార్ గౌడ్ తీవ్ర విమర్శలు**

**హైదరాబాద్, మే16 (ప్రజా మంటలు) :** త్వరలోనే కాంగ్రెస్ హైకమాండ్ తెలంగాణకు కొత్త చీఫ్ ను నియమిస్తుందని, తానూ రేసులో ఉన్నానని ఎమ్మెల్సీ, పీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ మహేశ్ కుమార్ గౌడ్ చెప్పారు. గాంధీ భవన్ లో ఆయన మీడియాతో మాట్లాడారు. పదవి కోసం ఎవరి ప్రయత్నాలు వారు చేసుకుంటున్నారని అన్నారు. సామాజిక కోణంతో సంబంధం లేకుండా సమర్థులకే రాష్ట్ర అధ్యక్ష పదవి దక్కుతుందని అన్నారు. అనుభవం, సీనియార్టీని దృష్టిలో పెట్టుకొని పీసీసీ చీఫ్ ఎంపిక ఉంటుందని చెప్పారు. 'బీఆర్ ఎస్ నేతలు సిగ్గు, లజ్జా లేకుండా ధర్నాలు చేస్తున్నారు. రైతులకు సంకెళ్లు వేసింది మీరు కాదా? మీ పాలనలో రైతులకు గజ దొంగల్లా బేడీలు వేశారు. గత పదేళ్లల్లో రైతులకు మీరు ఏం చేశారు? నేరెళ్ల ఘటన ఎవరి హయాంలో జరిగింది? వరి వేస్తే ఉరి అన్నది ఎవరు? రైతులను వరి సాగు వద్దని చెప్పి కేసీఆర్ తన ఫామ్ హౌస్ లో వరి వేసుకోలేదా? కేసీఆర్ లాగా రైతుల విషయంలో మోసం చేసే సర్కార్ మాది కాదు'అని మహేశ్ కుమార్ గౌడ్ అన్నారు.

# చెరువులో పడి ముగ్గురు బాలికల మృతి

**తిరుపతి మే16 (ప్రజా మంటలు) :** తిరుపతి జిల్లాలో విషాదం చోటు చేసుకుంది. ప్రమాదవశాత్తు చెరువులో పడి ముగ్గురు బాలికలు మృతి చెందారు. వడమాలపేట మండలం ఎస్బీఆర్‌పురానికి చెందిన బాలికలు స్థానిక శివాలయానికి వెళ్లారు. ఆ పక్కనే ఉన్న చెరువు దగ్గరకు వెళ్లగా వారు ప్రమాదవశాత్తు చెరువులో పడ్డారు. తొలుత ఓ బాలిక పడటంతో మిగిలిన ఇద్దరూ రక్షించే ప్రయత్నం చేశారు. కానీ వాళ్లు కూడా చెరువులో పడ్డారని తెలుస్తోంది. ముగ్గురు బాలికల మృతదేహాలను బయటకు తీసి పోస్టుమార్టంకు తరలించారు. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. ముగ్గురు బాలికల మృతిలో స్థానికంగా విషాద ఛాయలు అలుముకున్నాయి.

# లేఖపై యాసిడ్ దాడి ఘటన విచారణ చేపట్టిన పోలీసులు

**రంగారెడ్డి, మే16 (ప్రజా మంటలు) :** గండిపేట మోకిలా ఇక్ఫయ్ యూనివర్సిటీలో యాసిడ్ ఘటనపై పోలీసులు దర్యాప్తు చేపట్టారు. బాధితురాలు విద్యార్థిని లేఖ్య తల్లిదండ్రుల ఫిర్యాదు మేరకు మోకీల పోలీసులు విచారణ చేస్తున్నారు. యాసిడ్ కలిపిన నీటితో స్నానం చేయడం వల్ల లేఖ్య అనే బీటెక్ చదువుతున్న విద్యార్థిని శరీరం కాలింది. తీవ్రగాయాల య్యాయి. చికిత్స కోసం ఆమెను అపోలో ఆస్పత్రికి తరలించారు. విషయం తెలుసుకున్న పోలీసు? సంఘటనా స్థలానికి చేరుకుని ఘటనపై ఆరాతీ స్తు న్నారు. ఈ ఘటన గురువారం (మే 16) మధ్యాహ్నంచోటు చేసుకుంది. ఎవరో గుర్తు తెలియని వ్యక్తులు లేఖ్య స్నానం చేసే బకెట్ లో యాసిడ్ పోయడంతో ఆమె గమనించలేదు. అదే బకెట్ లో నీటితో స్నానం చేయడంతో ఈ సంఘటన జరిగింది. ఇది గమనించిన తోటి విద్యార్థినిలు, యూనివర్సిటీ సిబ్బంది లేఖ్య ను అపోలో ఆస్పత్రికి తరలించారు. ప్రస్తుతం లేఖ్య కు చికిత్స జరుగుతోంది. విషయం తెలుసుకున్న పోలీసులు సంఘటన స్థలానికి చేరుకొని కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

# పల్నాడులో పెట్రో బాంబుల కలకలం

**వైకాపా నేత ఇంట్లో 29 పెట్రోల్ బాంబులు గుర్తింపు**



**పల్నాడు,మే16 (ప్రజా మంటలు) :** పల్నాడులో పెట్రో బాంబుల కలకలం రేపాయి. వైకాపా నేత ఇంట్లో 29 పెట్రోల్ బాంబులు గుర్తించారు. పల్నాడు జిల్లా సత్తెనపల్లి నియోజకవర్గంలో పెట్రోల్ బాంబులు కలకలం రేపుతున్నాయి. తాజాగా మరో వైకాపా నేత ఇంట్లో 29 పెట్రోల్ బాంబులు బయటపడ్డాయి. ఎన్నికల అనంతరం పల్నాడులో చెలరేగిన హింసతో పోలీసులు విస్తృతంగా చేపట్టిన తనిఖీల్లో వైకాపా నేతల ఇళ్లలో వరుసగా పెట్రోల్ బాంబులు లభ్యమవుతుండటంతో అలజడి నెల కొంది. బుధవారం రాత్రి మాచవరం మండలం పిన్నెల్లి గ్రామంలో వైకాపాకు చెందిన ఐదుగురి నేతల ఇళ్లలో పెట్రోల్ బాంబులు గుర్తించిన పోలీసులు.. గురువారం ముప్పాళ్ల మండలం మాదలలో తనిఖీలు చేస్తుండగా వైకాపా నేత సైదా ఇంట్లో 29 పెట్రోల్ బాంబుల్ని గుర్తించారు. ఎన్నికల వేళ దాడుల కోసం ఈ బాంబుల్ని తయారు చేసినట్లు తెలుస్తోంది. అలజడి సృష్టించి ప్రజల్ని భయాందోళనకు గురిచేసి రాజకీయ లబ్ది పొందేందుకు ఇలాంటి చర్యలకు పాల్పడుతున్నట్లు పోలీసులు గుర్తించారు. వైకాపా నేతల ఇళ్లల్లో వరుసగా పెట్రోల్ బాంబులు బయట పడుతుండటంతో పోలీసుల్లోనూ అలజడి మొదలైంది. పోలింగ్ రోజు జరిగిన దాడుల విషయంలో పోలీసులు నిర్లిప్తంగా వ్యవహరించినప్పటికీ.. హింసాత్మక ఘటనలతో అధికారుల తీరుపట్ల ఈసీ ఆగ్రహం వ్యక్తం చేయడం, సీఎస్, డీజీపీలను వివరణ ఇవ్వాలంటూ సమన్లు ఇవ్వడంతో పోలీసులు అప్రమత్తమయ్యారు. ఈసీ ఆదేశాల మేరకు దాడుల్ని నియంత్రించేందుకు పల్నాడు జిల్లాలో నిన్న 144 సెక్షన్ విధించి ఎవరూ బయటకు రాకుండా కట్టడి చేశారు. ఇందులో భాగంగానే సమస్యాత్మకంగా వున్న గ్రామాల్లో తనిఖీలు చేస్తుండటంతో వైకాపా నేతల ఇళ్లలో ఇలా పెట్రోల్ బాంబులు వెలుగు చూస్తుండటం ఆందోళన రేపుతోంది.

# బోనస్‌తో మద్దతు ధరలు చెల్లించాలి

**రైతులకు ఇచ్చిన హామీని నిలబెట్టుకోవాలి - ఎమ్మెల్యే గంగుల కమలాకర్ డిమాండ్**

**కరీంనగర్, మే16 (ప్రజా మంటలు) :** రైతులకు బోనస్ చెల్లింపు విషయంలో ప్రభుత్వం పునరాలోచించాలని ఎమ్మెల్యే గంగుల కమలాకర్ అన్నారు. వందల హామీలిచ్చి గద్దెనెక్కిన కాంగ్రెస్ ప్రభుత్వం రైతు వ్యతిరేక విధానాలు అవలంబిస్తోందన్నారు. డిసెంబర్ 9న రుణమాఫీ అని రేవంత్ రెడ్డి ఇప్పటి వరకు దిక్కు లేదన్నారు. రైతు బంధు, రైతు భరోసా ఇచ్చే పరిస్థితి లేదన్నారు. ఛత్తీస్‌ఘడ్ తరహాలో ఎకరాకు 500 బోనస్ ఇస్తామని రైతులకు ఎన్నికల్లో హామీ ఇచ్చి విస్మరించారన్నారు. రైతుల బోనస్ కు ఆశపడి కాంగ్రెస్‌కు ఓటువేస్తే గద్దెనెక్కిన తరవాత మాట మార్చారన్నారు. బోనస్ విషయంలో ప్రభుత్వం పునరాలోచించాలని అన్నారు. క్వింటల్ వడ్లకు 2200 రూపాయల మద్దతు ధరతో పాటు 500 బోనస్ ను బేషరతుగా అందించాలన్నారు. ఇప్పటి వరకు దొడ్డు వడ్లు , సన్న వడ్లు అని గుర్తించలె..ప్రభుత్వం సన్న వడ్లను ఏ రకంగా గుర్తిస్తారు..? అని ప్రశ్నించారు. వడ్లలో గ్రేడ్ 1 మాత్రమే ఉంటుంది..ప్రభుత్వం సన్న వడ్లను ఎలా గుర్తిస్తారు అని ప్రశ్నిస్తున్నాం అన్నారు. తెలంగాణలో యసంగి మొత్తం 90 శాతం మంది రైతులు దొడ్డు వడ్లు మాత్రమే పండిస్తారు..వారికి కూడా బోనస్ ఇవ్వాలన్నారు. వెనువెంటనే ప్రభుత్వం ప్రతీ రైతుకు ఓపీఎంఎస్ ద్వారా బోనస్ ఇవ్వాలన్నారు. వడ్ల కొనుగోలు చివరి దశలో ఉన్న ఇప్పటికీ 30 లక్షలు దాటలేదంటే మిగిలినవి ఎప్పుడు పూర్తి చేస్తారన్నారు. మా హయంలో 95 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు చేయగా ఇప్పుడు మాత్రం మొత్తం కేవలం 40 లక్షలు మాత్రమే అంటున్నారు..మిగతా వడ్లు ఏమయ్యాయన్నారు. గత సంవత్సరానికి ఇప్పటికీ ధాన్యం పంట ఎందుకు తగ్గిందన్నారు. రైతు ప్రభుత్వమని చెబుతున్న కాంగ్రెస్ పార్టీ తడిసిన ధాన్యాన్ని మొలకెత్తిన వాటిని పూర్తిస్థాయిలో కొనుగోలు చేయాలన్నారు. బోనస్ విషయంలో ప్రభుత్వం పునరలోచించకపోతే రైతుల పక్షాన మా ఉద్యమాలు తప్పవన్నారు.




# ధాన్యం కొనుగోళ్లలో అదే ఉదాసనీత

## ప్రభుత్వం మారినా మారని తీరు

## ఓవైపు అకాల వర్షాలు..మరోవైపు కొనుగోళ్లో జాప్యం

## అధికారుల నిర్లక్ష్యంతో అన్నదాతల ఆందోళన



**వరంగల్/నిజామాబాద్,మే16 (ప్రజా మంటలు):** అన్నదాతలను ఏ ప్రభుత్వం వచ్చినా ఆదుకోవడం లేదన్నది అర్థం అయ్యింది. వర్షాలతో పంటలు నష్టపోయి రైతులు లబోదిబోమంటున్నా అధికారులు మాత్రం రైతుల వద్దకు వెళ్లడం లేదు. మార్కెట్ కమిటీలు ఉన్నా ఉత్తిదే అని తేలింది. వ్యవసాయ మంత్రి తుమ్మల నాగేశ్వర రావు ప్రకటనలకే పరిమితం అయ్యారు. ఇటీవల ధాన్యం అకాల వర్షాలకు పూర్తిగా తడిసిపోయింది. అలాగే ధాన్యం కొనుగోళ్లు చురుకుగా సాగడం లేదు. గత ప్రభుత్వం ప్రచారార్భాటం చేసిందే తప్ప కొనుగోళ్లపై చిత్తశుద్ది ప్రకటించలేదు. ఇప్పుడేమో ధర్నాలు, ఆందోళనలకు బిఆర్ఎస్ పిలుపునివ్వబం సిగ్గుచేటు. ఇకపోతే కాంగ్రెస్ కూడా అదే దారిలో నాడుస్తోంది. క్షేత్రస్థాయిలో మార్కెటింగ్ సిబ్బందిని పంపి ధాన్యం మొత్తాన్ని కొనేలా ప్రణాళికలు సిద్దం చేయలేదు. దీంతో ఆరుగాలం కష్టపడి పండించిన రైతులు పంటను అమ్ముకోవడం అన్నదాలకు కష్టంగా మారింది. ఇప్పటికే ధరల హెచ్చు తగ్గులతో తీవ్రంగా నష్టపోతుండగా, పంటను అమ్ముకోలేని పరిస్థితి నెలకొంది. వరి, వేరుశనగ, జొన్న,మక్కజొన్న ఇలా పంట ఏదైనా కొనుగోళ్లు సక్రమంగా లేవు. మిల్లుల చుట్టూ తిరిగినా ఫలితం లేకపోవడంతో రైతులు ఆందోళనకు దిగుతున్నారు. కొన్నిచోట్ల రైతులు మార్కెట్ కార్యాలయానికి వెళ్లి అధికారులకు ఫిర్యాదు చేయగా వ్యాపారులను అడగాలని సూచించారు. రైతులు మిల్లుల వద్దకు వెళ్లి వేరుశనగను కొనుగోలు చేయాలని కోరగా కొందరు నిరాకరించారు. మరికొందరు క్వింటాల్‌కి రూ.4వేల చొప్పున ఖరీదు చేస్తామని చెప్పారు. ఉదయం నుంచి సాయంత్రం వరకు చూసి ఎవరూ కొనుగోలు చేయకపోవడంతో చేసేదేమీ లేక వరంగల్ జిల్లాలో వేరుశనగ రైతులు మళ్లీ బస్తాల్లో నింపుకొని ఇళ్లకు తీసుకెళ్లారు. పంట పండించడం ఒక ఎత్తయితే పంట అమ్ముకోవడం మరో ఎత్తవుతున్నది. మార్కెట్‌లో వేరుశనగను ఎవరూ ఖరీదు చేయకపోవడంతో అధికారులకు ఫిర్యాదు చేసినా పట్టించుకోవడంలేదు. మిల్లుల వద్దకు వెళ్లి అడిగితే తక్కువ ధరకు కొంటామంటున్నరు. ఎకరానికి 10 క్వింటాళ్లకు పైగా దిగుబడి రావాల్సి ఉండగా, 5 క్వింటాళ్లే వచ్చింది. దిగుబడి తగ్గి నష్టపోగా, ధర లేకపోవడం, వ్యాపారులు కొనుగోలు చేయడానికి ముందుకు రాకపోవడంతో సాగుచేయడం భారంగా మారుతోంది. మద్దతు ధర పెట్టిన పెట్టుబడి రాక ఆర్థికంగా నష్టపోవాల్సి వస్తోంది. మద్దతు ధర చెల్లించడంలో ప్రభుత్వం విఫలమైంది. ధాన్యం కొనుగోళ్లలో జాప్యంతో అకాల వర్షానికి వడ్ల బస్తాలు తడిసి ముద్దయ్యాయని రైతులు ఆగ్రహం వ్యక్తంచేశారు. కామారెడ్డి జిల్లాలో న్నదాతలు ఆందోళన చేపట్టారు. ధాన్యం తూకం వేయకుండా, తూకం వేసిన ధాన్యం తరలించకుండా నిర్వాహకులు నిర్లక్ష్యం వహిస్తున్నారని ఆరోపించారు. అధికారులు, కొనుగోలు కేంద్రాల నిర్వాహకుల తీరుకు నిరసనగా బోధన్-హైదరాబాద్ జాతీయ రహదారిపై రైతులు బైఠాయించారు. ఐదు రోజులుగా ధాన్యం కొనుగోళ్లు నిలిచిపోయాయని, రెండు రోజులుగా కురుస్తున్న వర్షానికి ధాన్యం తడుస్తున్నదని తెలిపారు. కొనుగోలు కేంద్రాల్లో కాంటాల సంఖ్య పెంచి లారీల కొరత తీరుస్తామని హామీ ఇవ్వాలని కోరుతున్నారు. తామే కొనుగోలు కేంద్రాలకు తీసుకువచ్చిన ధాన్యం పది రోజుల నుంచి తూకం చేయడం లేదు. సొసైటీ వాళ్లను అడిగితే రైస్‌మిల్లర్లు వద్దని చెబుతున్నారని సమాధానం ఇస్తున్నారు. జిల్లాస్థాయి అధికారులు స్పందించి ధాన్యం కొనుగోళ్లు వేగవంతం చేసి మా రైతులను ఆదుకోవాలని కోరుతున్నారు. ధాన్యం కొనకపోవడంతో అకాల వర్షాలకు ధాన్యం తడిసింది. మొలకలు వస్తున్నాయి. అధికారులు స్పందించి ధాన్యం వెంటనే కొనుగోలు చేయాల్సి ఉంది. ఇకపోతే ఇటీవల కురిసిన అకాల వర్షం రైతులకు అపార నష్టం మిగిల్చింది. పలు గ్రామాల రైతులు విక్రయానికి తీసుకొచ్చిన జొన్నలతోపాటు తూకం వేసిన జొన్న బస్తాలు వర్షానికి తడిసి ముద్దయ్యాయి. జొన్నలను కొనుగోలు కేంద్రానికి తీసుకొచ్చామని, తూకం వేసిన అనంతరం లారీల కోసం ఎదురుచూడాల్సిన పరిస్థితి నెలకొన్నదని రైతులు తెలిపారు. జొన్న బస్తాలను తరలించేందుకు ఒక్కో బస్తాకి రూ.10-రూ.20 తీసుకుంటున్నారని ఆరోపించారు. రాష్ట్రం అంతటా ఇదే దుస్థితి నెలకొంది. వెంటనే ధాన్యం కొనుగోళ్లు చేపట్టి రైతులకు ఊరట కల్పించాల్సి ఉంది. ఈ విషయంలో రేవంత్ ప్రభుత్వం వెంటనే క్షేత్రస్థాయిలో అధికారులకు గట్టి ఆదేశాలు ఇవ్వాలి.

# నిజమైన స్వేచ్ఛ



చాకలి సుబ్బయ్య ఒక గాడిద ,కుక్క, కొన్ని కోళ్ళు పెంచుకుంటూ, వాటికి కడుపు ని0డా తిండి పెట్టి ప్రేమగా చూసుకుంటు%శీ%డేవాడు. గాడిదకు బలరాజ్ అని, కుక్కకు విశ్వాస్ అని పేర్లు పెట్టుకున్నాడు. రోజు ఊర్లో వాళ్ళ బట్టలు బలరాజ్ వీపుపై వేసి రేవుకు తీసుకెళ్ళి ఉతికి ఎవరి బట్టలు వాళ్ళకి మల్లెపువ్వులా తెల్లగా చేసి ఇచ్చేవాడు..

ఒక రోజు ఎప్పటిలాగే బాలరాజు పై బట్టలు వేసి రేవుకి తీసుకెళ్ళి బట్టల మూటను దింపి బాలరాజును అక్కడేవున్న చెట్టు కింద దాణా వేసి వెళ్ళి బట్టలు బండకేసి బాదుతూ ఉతుకుతున్నాడు. తనలాగే కొందరు చాకలివాళ్ళు రేవులో బట్టలు ఉతుకుతున్నారు. ఇంతలో వాళ్ళలో ఒకతను కళ్ళుతిరిగి కింద పడిపోవడంతో అతని భార్య ఏడుస్తూ కేకలు పెట్టడంతో అందరు అతని వద్దకు పరుగెత్తారు. సుబ్బయ్య గూడా వచ్చి వెంటనే అక్కడవున్న బండ పై అతన్ని పడుకోపెట్టి ఆ పక్కనే ఉన్న ఆసుపత్రికి తీసుకెళ్ళారు.

సుబ్బయ్య గంట గడిచినా రాకపోవడంతో బాలరాజు చూసి చూసి ఆలోచనలో పడి చివరికి 'నేను ఎప్పుడు ఇల్లు, రేవు తప్ప ఏమి చూడలేదు. ఇప్పుడైనా అలా తిరిగి వస్తాను అని మనసులో అనుకుని బయలు దేరి అన్నింటిని చూస్తూ చాలా దూరం నడిచి చివరికి ఊరి పొలిమేర వద్ద ఉన్నఅడవి వద్దకు చేరుకుంది..
అక్కడవున్న పెద్ద పెద్ద వున్న పూల, కాయలు చెట్లు,పొదలు,మొక్కలు చూసి 'ఆహా! ఇలాంటి ప్రదేశము ఎప్పుడు చూడలేదు.. లోపల ఇంకెంత అందంగా వుంటుందో ' అని మనసులో అనుకుంటూ అడవిలోకి అడుగు పెట్టింది.

అక్కడ చెట్లు, మొక్కలు చూసి ఇక్కడ మన మేతకు కొదవ వుండదు, హాయిగా బతికేయవచ్చు ,అలాగే ఏ బరువులు మోయ నక్కరలేదు అనుకంటూ కొంచం లోపలకు వెళ్ళగానే చెట్టుపై కోతి కిచ్ కిచ అని అరవడంతో అక్కడికి కుందేళ్ళు ,జింకలు ,ఏనుగు , పక్షులు , ఉడుతలు అక్కడకు వచ్చాయి. వాటిని చూసి బలరాజ్ అవాక్కైనాడు. కొంత సేపటికి ' అమ్మో ఇన్ని రకాల జంతువులు ఇక్కడ ఆహారం తింటూ , హాయిగా బతుకుతున్నాయి. వీటితో మనం స్నేహం చేస్తే ఇక్కడే వుండి పోవచ్చు 'అని అనుకుంటుండగా, కుందేలు ' ఏయ్... ఎవరు నీవు ?ఈ అడవికి కొత్తగా వున్నావు? ఎందుకు వచ్చావు చెప్పు ?అంది.. '


ఇంత చిన్నగా వున్నా ఇది ఎన్ని ప్రశ్నలు వేసింది. అని అనుకుని ' చెప్తా వినండి. నేను గాడిదను మా యజమాని నాకు బాలరాజ్ అని పేరు పెట్టాడు. నేను మా యజమాని వద్ద బట్టల మూటలు వీపు పై ఎత్తుకుని రేవు వెళ్లి రావడం అదే నా వృత్తి.. నా యజమాని చాలా మంచి వాడు. నాతొ పాటు ఒక కుక్కను ,కోళ్ళను పెంచుకుంటూ తను తిన్నా తినక పోయినా మాకు ఏ రోజు పస్తులు పెట్టలేదు . 'అయితే ఇక్కడికెందుకు వచ్చావ్ ? ' అని జింక అడిగింది.
నేను ఇక్కడికి రావాలనుకోలేదు మా యజమాని రేవు వద్ద తన వాళ్ళకు బాగలేదని వైద్యుడి దగ్గరకు తీసుకెళ్ళాడు ఎంతకు తిరిగి రాకపోవడంతో నేను అటుతిరిగి ఇటు తిరిగి ఈ ప్రదేశానికి వచ్చాను.. ఇక్కడి వాతావరణం , మీరందరూ కలిసి మెలిసి స్వేచ్ఛగా వుండడం చూశాక నాకు మీతో స్నేహం చేయాలని ,ఇక్కడే వుండి పోవాలని అనిపించింది ' అనగానే చెట్టు మీద కోతి కిచ కిచ లాడుతూ కిందికి దిగి వచ్చి ' బాగా ఆలోచన చేసారు బలరాజ్ గారు.. .. ఈ అడవిలో ని పరిస్థితులు నీకు పూర్తిగా తెలిసినట్లు లేదు.. ఇక్కడ ఆహారానికి కొదవలేదు.. అందరు అనుకున్నంత స్వేచ్ఛ మాకు లేదు.. ఈ అడవికి రాజు సింహం దానికి ఆకలి వేస్తే మాలో ఎవరో ఒకరిని వేటాడి తినేస్తుంది. రోజు బిక్కు బిక్కు మని భయంతో బతకాల్సిందే, మరో వైపు ఏ వేట గాడో వచ్చి ఎప్పుడు ప్రాణాలు తీస్తాడో, ఎత్తు కెళ్ళుతాడో తెలియదు. ఒకసారి ఒక పులి నీలాగే అన్ని చూడాలని అడవి దాటి గ్రామం లొకి వెళ్లి అక్కడవున్న ఒక ఆవు దూడను వేటాడి తినగా, అక్కడి రైతులు దాన్ని బోనులో పడేసి మళ్ళి ఈ అడవిలో వదలడం చేసారు. దానికి బుద్ధి వచ్చింది.
ఒకోక్కసారి ఏ జంతు ప్రదర్శన శాలలోనో ఎత్తుకెళ్ళి పడేస్తారు.. ఇంకా కొన్ని సార్లు చెట్లు చెట్లు రాసుకుని నిప్పు పుట్టి అడవి తగలబడంతో చిన్న జంతువులు ,పక్షులు , పురుగులు చనిపోతాయి.. ' అంది ఆ మాటలకి బాలరాజ్ ఆలోచనలో పడ్డాడు..
జింక ' అంతేకాదు బలరాజ్ గారు.. ఈ పచ్చని చెట్లు ,వాతావరణం ,మేమదరం ఇక్కడ కలిసి స్వేచ్ఛగా బతుకుతున్నామని మీరు అనుకోవచ్చు, ఈ రోజు మా సింహ రాజుకి ఆరోగ్యం బాగాలేదు కాబట్టి మేము అందరం ఇక్కడ కలిసి మాట్లాడుకు0టున్నాం.. లేకుంటే ఎవరి దారి వాళ్ళదే. మా కష్టాలు ఎవరితో చెప్పుకోవాలో తెలియదు అనడంతో బాలరాజ్ కు భయం పట్టుకుంది.
వెంటనే ఉడుత 'మీ యజమాని నిన్ను ఎంతో ప్రేమతో చూసుకుంటూ , కడుపు నిండా వేళకి తిండి పని చేయించు కుంటున్నాడు ,నీకు శ్రమకు తగిన ఫలితం దొరుకుతోంది .. మాకు నీకున్న స్వేచ్ఛగుడా లేదు , మేము మా కోసం బతకాలి ,మా కూనలని రక్షించుకోవాలి. మా రోజు వారి శ్రమ అంతా మా తిండి సంపాదనకు సరిపోతుంది , ఏ క్రూరజంతువు బారిన పడ కుండా తప్పించుకునేందుకు రోజు గడిచి పోతుంది. నీలా జనాల్లో తిరగలేము. ధైర్యం లోనే స్వేఛ్ఛ వుంటుంది. నీ బతుకే మాకంటే నయం. వెళ్ళు వెళ్ళు నీ యజమాని కి సేవ చేస్తూ కాలం గడుపు అంటుండగానే అడవిలో ప్రవేశించిన సుబ్బయ్య " బాలరాజ్.. బాలరాజ్ అని అక్కడికి చేరుకున్నాడు.
అతని పిలుపు తో బాలరాజ్ యజమాని వచ్చాడని గ్రహించిన కోతి ' అదిగో బాలరాజ్ గారు నీ కోసం ఎవరో వచ్చారు చూడు 'అంది. సుబ్బయ్య " అరె బాలరాజ్ ఇక్కడికెలా వచ్చావురా ? అని దాన్ని ప్రేమగా నిమిరాడు.. .. నీవు లేకపోతే నేనెల బతికేది ? మన ఇంటి పక్కన వున్న రైతు రంగయ్య నీవు ఈ అడవి లోకి వెళ్ళడం చూశానని చెప్పడంతో "నేను ఈ అడవికి వెతుక్కుంటూ వచ్చాను.. పద మనింటికి" అంటూ తోలుకెలుతున్న ప్పుడు బాలరాజ్ మనసులో' ఆ జంతువులు తనతో స్నేహం చేయక పోయినా సోమరి తనం లేకుండా నిజమైన స్వేచ్ఛతో బతకడానికి అర్థం చెప్పాయి' అనుకుంటూ యజమాని వెంట నడిచింది..

**-కంచనపల్లి ద్వారకనాథ్, తిరుపతి- 9985295605**




# కాంగ్రెస్ కలలు ఫలించేనా !

కాంగ్రెస్ పార్టీలోఆత్మవిశ్వాసం పెరుగుతోంది. ఇండియా కూటమి విజయం సాధిస్తుందన్న ధీమాతో నేతలు ఉన్నారు. ఇండియా కూటమి నేతల్లో సైతం ఆత్మ విశ్వాసం పెరిగింది. కాంగ్రెస్ నేతలు కూడా ఇక ప్రభుత్వం తమదే అన్న ధీమాలో ఉన్నారు. ఎన్నికలు జరుగుతున్నాయి కనుక ప్రజలకు ఆ మాత్రం విశ్వాసం కల్పించాల్సిందే. లేకుంటే ప్రజలు కూడా నమ్మరు. ఇప్పటికే నాలుగు విడతల ఎన్నికలు ముగిశాయి. మరో మూడు విడుతల్లో ఎన్నికలతో జూన్ 1న పోలింగ్ ముగియనుంది. ప్రజలు కాంగ్రెస్‌ను ఏ మేరకు నమ్మారన్నది జూన్ 4న ఫలితాల్లో తేలనుంది. వారి విధానాలు ప్రజలకు చేరాయా...కాంగ్రెస్‌ను నమ్మవచ్చా లేదా అన్నది కూడా తేల్చనున్నారు. రాహుల్ గాంధీ వయనాడ్‌తో పాటు, రాయబరేలిలో పోటీ చేస్తున్నారు. అమేథీలో పోటీకి వెనుకంజ వేశారు.అలాగే వయనాడ్ ఎన్నిక ముగిసిన తరవాతనే రాయబరేలి ని ఎంచుకోవడం గమనించవచ్చు. ఎందుకంటే ఎక్కడో భయం వెన్నాడుతోంది. ఇంతకాలం తమకు బడుగుబలహీన వర్గాలు,మైనార్టీలు అండగా ఉన్నారని భావించినా గత రెండు ఎన్నికల్లో బొక్కబోర్లా పడ్డది. రాష్ట్రాల ఎన్నికల్లోనూ అదే పరాభవం ఎదురయ్యింది. ఈ క్రమంలో బిసి గణన, రిజర్వేషన్ల అంశం నెత్తికెత్తుకుంది. ఈ వర్గాలను నమ్మించడానికి ఇంతకన్నా వేరు మార్గం కాంగ్రెస్ ముందు లేదు. అలాగే దేశవ్యాప్తంగా మళ్లీ బలం పుంజుకోవడానికి, దూరమైన వర్గాలను దగ్గరకు చేర్చుకునేందుకు పాదయాత్రలు, ఆందోళనలకు శ్రీకారం చుట్టింది. ఈక్రమంలో కన్యాకుమారి నుంచి కశ్మీరు వరకు రాహుల్ పాదయాత్ర చేపట్టారు. నిరుద్యోగం, ధరల పెరుగుదల వంటి అంశాలపై పోరాటాలు ప్రారంభించారు. ప్రజల్లో ఈ అంశాలపై చర్చించారు. మొత్తంగా ఇంత కాలం ప్రజలకు దూరంగా ఉంటూ వచ్చిన కాంగ్రెస్ గత రెండేళ్లలో అనే కార్యక్రమాలు, ఆందోళనల ద్వారా ప్రజలకు చేరువ కావాలన్న సంకల్పంతో మళ్లీ అధికారం కోసం ఈ ఎన్నికల్లో పోరాడుతోంది. ఇండియా కూటమిలో అన్ని పార్టీలు మనస్ఫూర్తిగా చేరకున్నా..ఉన్న పార్టీలను కలుపుకుని పోవడం కొంత కలసివచ్చే అంశమే. అయితే ప్రజలు ఎందుకు దూరమ్యారో..వారిని ఎలా దరికి చేర్చుకోవాలో ఆత్మపరిశీలన కూడా అవసరమే. గత పదేళ్ల యూపిఎ హయాంలో జరిగిన పొరపాట్లను, కుంభకోణాలపై ప్రజలకు వివరణ ఇచ్చుకోవాల్సి ఉన్నా వాటికి జోలికి వెళ్లడం లేదు. స్వాతంత్ర్యం తామే తెచ్చామని, అభివృద్ధి అంతా తమ హయాంలోనే జరిగిందని గొప్పలు చెప్పుకోవడం మానాలి. దేశవ్యాప్తంగా బలం పుంజుకోవడానికి, దూరమైన వర్గాలను దరిజేర్చుకునేందుకు కాంగ్రెస్ ప్రయత్నం మంచిదే అయినా..ప్రజలకు ఏంచేయబోతున్నారో.. చెప్పుకునేందుకు సిద్ధంగా ఉండాలి. కన్యాకుమారి నుంచి కశ్మీరు వరకు 'భారత్ జోడో యాత్ర' పేరిట రాహుల్ పాదయాత్ర కొంత కదలిక తీసుకుని వచ్చింది. ప్రధాని మోదీ హయాంలో సమాజంలో వివిధ వర్గాల మధ్య సామరస్యం దెబ్బ తిందని.. సామరస్యాన్ని పరిరక్షించేందుకు, రాజ్యాంగ విలువలను కాపాడేందుకు 'భారత్ జోడో యాత్ర' ప్రారంభించా నని రాహుల్ ప్రకటించారు. నిరుద్యోగం, ధరల పెరుగుదల వంటి సమస్యలపై ఎప్పటికప్పుడు కాంగ్రెస్ నేతలు నిలదీస్తూనే ఉన్నారు. ఇకపోతే బిసి గణన లన్నది ఏ మేరకు సత్ఫలితాలు ఇస్తదన్నది చూడాలి. అన్ని స్థాయుల పదవుల్లో ప్రస్తుతం ఎస్సీ, ఎస్టీ, ఓబీసీ, మైనారిటీలకు ఇస్తున్న 20 శాతం ప్రాతినిధ్యాన్ని 50 శాతానికి పెంచాలని, ఉపకులాలకు కూడా అత్యధిక ప్రాధాన్యమివ్వాలని కాంగ్రెస్ తన లక్ష్యంగా పేర్కొంది. నిజానికి ఈ వర్గాలన్నీ తొలుత కాంగ్రెస్ వెన్నంటే ఉన్నాయి. కానీ ప్రకటలనకే పరిమితం అయిన వీరి పురోభివృద్ధి ఆచరణలో కానరాలేదు. కాలక్రమంలో ఈ వర్గాలన్ని క్రమంగా దూరం అవుతూ వచ్చాయి. దీంతో మళ్లీ ఈ వర్గాలను దగ్గరకు చేర్చుకునే అవసరం ఏర్పడింది. ప్రజలను దూరం చేసుకున్నామన్న బాధను రాహుల్ గుర్తించారు. అందువల్ల సుదీర్ఘ ప్రణాళికలో ఈ ఎన్నికల్లో పోరాడుతున్నారు. సంస్థాగతంగా చేయాల్సిన మార్పులకు సంబంధించి కూడా కొన్ని నిర్ణయాలు తీసుకున్నారు. 2024 ఎన్నికలను దృష్టిలో ఉంచుకుని.. పార్టీ సంస్థాగత స్వరూపం, పదవుల నియామక నిబంధనలు, కమ్యూనికేషన్లు, పబ్లిసిటీ, ప్రజలకు చేరువ కావడం, నిధులు, ఎన్నికల నిర్వహణ వంటి అంశాల్లో జాగ్రత్తలు తీసుకుని ముందుకు సాగుతున్నారు. ప్రస్తుత కష్టనష్టాలను కచ్చితంగా అధిగమిస్తామని, ఇదే మన సంకల్పమని సోనియా ప్రకటించారు. ఇదంతా బాగానే ఉన్నా కొన్ని విప్లవాత్మక విషయాల్లో మోడీ తీసుకున్న నిర్ణయాలపై పార్టీ వైఖరిని చర్చించలేదు. కాశ్మీర్ 370 ఆర్టికల్ రద్దు, ఉమ్మడి పౌరస్మృతి వంటి విషయాల్లో కాంగ్రెస్ విపక్షాల ధోరణి తిరోగమన దిశగా ఉన్నాయి. ప్రభుత్వరంగ సంస్థలను మోడీ ప్రభుత్వం విచ్చలవిడిగా అమ్ముతున్న క్రమంలో దీనిని అడ్డుకోవడానికి ఏం చేయబోతున్నారో చెప్పలేదు. కరోనా అనంతర విపత్క పరిస్థితుల్లో ఆర్థికరంగం కుదేలయ్యింది. దీన్ని ఎలా చేస్తే ముందుకు పోతామో ఓ విధానపత్రం ప్రకటించి ఉంటే బాగుండేది. తమ పార్టీ అధికారంలోకి వస్తే ఈవీఎంలను తొలగిస్తామని, వాటి స్థానంలో బ్యాలెట్లను పునరుద్ధరిస్తామని చెప్పడం ద్వారా సాంకేతికతను అవహేళన చ ఏయడం తప్ప మరోటి కాదు. ఇలా అన్ని విషయాల్లో కాంగ్రెస్ వైఖరి ఇదని ప్రకటించి ఉంటే ప్రజలు నమ్మేవారు. కానీ అలా చేయలేక పోయారు. మేనిఫెస్టోలో కేవలం తాయిలాతు మాత్రమే ప్రకటిచారు. దేశానికి దివానిర్దేశం చేయగల విధానాలను పొందుపర్చలేదు. అయితే కాంగ్రెస్ మాత్రం ఎన్నికల ఫలితాలపై ధీమాగా ఉంది. మొత్తంగా దూరమైన ప్రజలను దగ్గరకు చేర్చుకునే క్రమంలో కాంగ్రెస్ పార్టీపై విశ్వసనీయత పెరిగేలా కసరత్తు మాత్రం చేశారు. ఈ కసరత్తు ఫలిస్తుందా...లేదా అన్నది జూన్ 4న ప్రకటించే ఫలితాల్లో వెల్లడి కానుంది.



## విద్యాబోధన, వ్యవసాయం రెండూ ఒకలాంటివే

వ్యవసాయం మాదిరిగానే విద్యాబోధన కూడా ఒక సాగు ప్రక్రియ లాంటిది.వ్యవసాయం ద్వారా పంటలు వృద్ధి చెందితే, విద్యాబోధన ద్వారా మనుషులు అభివృద్ధి చెందుతారు. ఒక రైతు తన పొలాన్ని దున్ని, విత్తనాలు విత్తి, నీరు పోసి, పంటను పండించి, దేశానికి అందించినట్లే, ఒక ఉపాధ్యాయుడు విద్యార్థుల మనస్సులలో జిజ్ఞాసను నింపి, వారిలోని స్వాభావిక సామర్థ్యాలను వెలికితీసి, మంచి గుణాలను అందించి, వారిని ఉత్తమ పౌరులుగా తీర్చిదిద్ది, దేశానికి అందిస్తాడు.
ఒక రైతు పంటలను పండించడం ద్వారా సమాజానికి సేవ చేస్తాడు. అలాగే, ఉపాధ్యాయుడు విద్యార్థుల్లో మేధస్సును, మంచి వ్యక్తిత్వాన్ని, ఆధ్యాత్మికతను మరియు వివిధ రకాల నైపుణ్యాలను పెంపొందించడం ద్వారా సమాజానికి సేవ చేస్తాడు. రైతులు నాసిరకం విత్తనాలను పొలాల్లో నాటితే దిగుబడి తగ్గి, తీవ్ర ఆహార సంక్షోభం వస్తుంది.అదేవిధంగా, విద్యార్థులకు చిన్న వయస్సులో నీతి, నైతికతలకు సంబంధించిన బీజాలను బోధించకపోతే, భవిష్యత్తును అంధకారం చేసే అనైతిక సమాజం నిర్మితమవుతుంది.
పంటలు పండడానికి అనువైన నేలను మరియు వాతావరణాన్ని ఒక రైతు ఎలా సమకూర్చుకుంటాడో అదే విధంగా,తరగతి గదిలో విభిన్న నేపథ్యాల నుండి వచ్చిన విద్యార్థులు పరస్పరం ఒకరినొకరు గౌరవించుకుంటూ పాఠ్యాంశాలను శ్రద్ధగా అభ్యసించే ఒక చక్కటి అభ్యాస వాతావరణాన్ని ఉపాధ్యాయుడు సమకూరుస్తాడు.
విద్యార్థుల్లో మేధస్సు, నైపుణ్యం, వ్యక్తిత్వం, ఆధ్యాత్మికతలను పెంపొందించ కుండా కేవలం కంఠస్థ పద్ధతి ద్వారా పరీక్షల్లో సాధించే మార్కులు వివిధ శుభ కార్యక్రమాల్లో కేవలం అలంకరణకు ఉపయోగించే పరిమళాన్ని వెదజల్లని కృత్రిమ పుష్పాలవంటివి. అంటే, కృత్రిమ పుష్పాలు, అందంగా ఉన్నప్పటికీ, సువాసన కలిగి ఉండవు. అదేవిధంగా, కేవలం కంఠస్థ పద్ధతి ద్వారా పొందిన మార్కులు, జ్ఞానం యొక్క పరిమళాన్ని కలిగి ఉండవు. విషయాల పట్ల అవగాహన పెంపొందించుకోవడం ద్వారా మరియు నేర్చుకున్న వాటిని అమలు చేయగల సామర్థ్యాన్ని పెంపొందించుకోవడం ద్వారా మాత్రమే విద్యార్థులు నిజమైన జ్ఞానాన్ని పొందగలరు. నిజమైన జ్ఞానం అనేది సహజ సిద్ధంగా సాగు చేయబడిన సువాసనలు వెదజల్లే పూల తోట లాంటిది.
ముగింపు సారాంశంగా, ఇలా మన విశ్లేషణ కొనసాగిస్తూ ఉంటే , విద్యాబోధనకు మరియు వ్యవసాయానికి మధ్య చాలా సారుప్యతలను మనం చర్చించుకోవచ్చు. ఈ రెండు వృత్తులకు అంకితభావం, సహనం మరియు వారు అభివృద్ధి పరచవలసిన పర్యావరణంపై లోతైన అవగాహన అవసరం. ఉపాధ్యాయుడు విద్యా కుసుమాలను వికసింప చేస్తే, రైతు ధాన్యాగారాలను వికసింపచేస్తాడు. ఉపాధ్యాయుడు మరియు రైతు ఇద్దరిదీ సమాజంలో చాలా బాధ్యతాయుతమైన పాత్ర.ఆరోగ్యకరమైన, విజ్ఞానవంతమైన మరియు అభివృద్ధి చెందుతున్న సమాజాన్ని రూపొందించడంలో ఉపాధ్యాయులు మరియు రైతుల బాధ్యతాయుతమైన కృషిని మనం అందరం అభినందిద్దాం.

**ననుబోలు రాజశేఖర్,**
**తాడేపల్లిగూడెం 9222579808**

# తెలుగు సినీ పరిశ్రమకు "అమ్మ" శాంత కుమారి




**రామ కిష్టయ్య సంగన భట్ల**
**9440595494**

తెలుగు చిత్ర పరిశ్రమ ఆప్యాయంగా 'అమ్మ' అని పిలుచుకునే నటి శాంతకుమారి అత్యంత పాత తరానికి, తొలి టాకీ చిత్రాల కాలానికి చెందిన సినీ నటి. తెలుగు సినిమా పరిశ్రమలో అలనాటి మేటి కథా నాయకులైన నందమూరి తారక రామారావు, అక్కినేని నాగేశ్వరరావు, ఎం.జి. రామచంద్రన్, శివాజీ గణేశన్ లతో పలు చిత్రాలలో నటించారు. 250 చిత్రాలలో విభిన్న పాత్రలు పోషించారు.

తాను హీరోయిన్‌గా ప్రధాన పాత్రల్లో నటించిన సినిమాలనే మళ్లీ తీసినపుడు తల్లి పాత్రల్లో నటించిన అరుదైన రికార్డు శాంతకుమారి సొంతం. ఎన్‌టి రామారావు నిర్మించి, దర్శకత్వం వహించిన తల్లా పెళ్ళామా చిత్రంలో ఆమె అమ్మమ్మ పాత్ర పోషించారు. ఆమె పేరొందిన దర్శకుడు పి.పుల్లయ్య సతీమణి. 1936లో 'శశిరేఖా పరిణయం' సినిమాతో నటజీవితం ప్రారంభించారు.

శాంతకుమారి అసలు పేరు వెల్లాల సుబ్బమ్మ. సుబ్బమ్మ వైఎస్ఆర్ జిల్లా ప్రొద్దుటూరు లో మే 17, 1920 సంవత్సరంలో జన్మించారు. తండ్రి వెల్లాల శ్రీనివాసరావుకు కళలు అంటే ఎంతో ఇష్టం. అందుకనే కూతురైన సుబ్బమ్మను మద్రాసులో ఉన్న ప్రొ.పి. సాంబమూర్తి వద్దకు కర్ణాటక సంగీతం, వయొలిన్ నేర్చు కోవటానికి దరఖాస్తు చేయించారు. డి.కె.పట్టమ్మాళ్... సుబ్బమ్మకు సహాధ్యాయిని. పదమూడేళ్ళ వయసులోనే సుబ్బమ్మ కర్ణాటక సంగీతంలో ఉత్తీర్ణురాలయ్యింది. పదిహేనేళ్ల వయసులో వయొలిన్ లో ఉత్తీర్ణురాలైనారు. తరువాత గురువుతో కలసి దక్షిణ భారతదేశం అంతా ఎన్నో కచేరీలు చేశారు. పదహారేళ్ళ వయసులోనే విద్యోదయా స్కూలులో పిల్లలకు సంగీతం నేర్పించే వారు. పదహారేళ్ళ వయసులో ఆలిం డియా రేడియో కళాకారిణి. ఆకాశవాణి కోసం సంగీత దర్శకుడు సాలూరు రాజేశ్వర రావుతో కలిసి పాడారు.



సుబ్బమ్మ కచేరి చూసిన దర్శక - నిర్మాత పి.వి.దాసు (పినపాల వెంకట దాసు) మాయా బజార్/శశిరేఖ పరిణయం (1936) సినిమాలో శశిరేఖ పాత్రను ఇచ్చారు. కానీ సుబ్బమ్మ సినిమా లలో నటించటానికి ఆమె బామ్మ నిరాకరించడంతో, పి.వి.దాసు, అయన మేకప్ మన్ మంగయ్య ఒప్పించడానికి ఎంతో ప్రయత్నించారు. సుబ్బమ్మను శశిరేఖ వేషంలో చూసిన ఆమె బామ్మ చివరకు ఆమె సినిమాలో నటించడానికి ఒప్పుకొన్నారు. దాసు, సుబ్బమ్మ కొంచెం పాతగా ఉందని పేరును శాంతకుమారిగా మార్చారు. శాంతకుమారిగా మారిన నట - గాయక సంచలనం తరువాత సినిమా సారంగధర (1937)లో చిత్రాంగి అనే దుష్ట పాత్రను ఎంతో ఉత్సాహ భరితంగా పోషించారు. చిత్ర దర్శకుడైన పి.పుల్లయ్యను ఇష్టపడి పెళ్ళి చేసుకొన్నారు. పెళ్ళి చేసు కొన్న తరువాత కూడ ఆమె నట జీవితం సాఫీగా కొనసాగింది. శాంతకుమారి పి.పుల్లయ్య దంపతులకు రాధ, పద్మ అనే ఇద్దరు కుమార్తెలు కలిగారు. పుల్లయ్య, శాంతకుమారి 1979 లో ముత్తైదువా అనే ఏకైక చిత్రంలో భార్య మరియు భర్తగా నటించారు.

శాంత కుమారి సినిమా జీవితం ప్రారంభ దశలో అన్నీ పురాణాలు ఇతివృత్తంగా ఉన్న సినిమాలలోనే నటించారు. యశోదగా కూడా నటించిన ఆమె కృష్ణుని ముద్దుచేస్తూ "చిరు చిరు నగవులు చిందే తండ్రి" అనే మధురమైన పాటను అద్భుతంగా పాడారు.

## మే 17..శాంత కుమారి జయంతి

శాంతకుమారికి మెదటి సాంఘిక చిత్రం ధర్మపత్ని. ఈ చిత్రంలో భానుమతి, శాంత కుమారి, రాళ్ల బండి కుటుంబరావు, పెద్దాపురం రాజు, బేబీ లక్ష్మి, ఆరణి సత్య నారాయణ మొదలైన వారు నటించారు. హనుమంత రావు అనే నటుడు హీరో పాత్ర ధారి. అందులో అక్కినేని నాగేశ్వరరావు పలువురు విద్యార్థులతో కలిసి, విద్యార్థిగా నటించారు. అక్కినేనికి శాంత కుమారికీ మధ్య ఎంతో ఆత్మీయ మైన అనుబంధం ఉండేది. అక్కినేనిని ఆమె అప్యాయంగా చిన్న తమ్ముడిని పిలచినట్లు "అబ్బి" అనే వారు. మాయలోకం సినిమాలో అక్కినేనికి ప్రక్క కథా నాయికగా నటించిన శాంత కుమారి, జయభేరి సినిమాలో వదినగా నటించారు, అర్ధాంగి సినిమాలోనైతే సవతి తల్లిగా నటించారు. ఎన్.టీ.ఆర్ కు కూడా తల్లా పెళ్ళామా సినిమాలో బామ్మగా నటించారు. తెలుగు సినీ పరిశ్రమలో అగ్రతారలైన ఎన్.టి. రామారావు, అక్కినేని నాగేశ్వర రావు, తమిళ సినీ ప్రముఖులు శివాజీ గణేశన్, జెమినీ గణేశన్ తదితరులకు చాలా చిత్రాల్లో శాంతకుమారి తల్లిగా నటించారు.

పద్మశ్రీ పిక్చర్స్, రాగిణి పిక్చర్స్ పేరుతో సొంతంగా ఇరవైకి పైగా సినిమాలను నిర్మించారు. తాను హీరోయిన్‌గా ప్రధాన పాత్రల్లో నటించిన సినిమాలనే మళ్లీ తీసినపుడు తల్లి పాత్రల్లో నటించిన అరుదైన రికార్డు శాంతకుమారి సొంతం. తమ కుమార్తె పద్మ పేరు మీద పద్మశ్రీ పిక్చర్స్ పేరును వారి కొన్ని సినిమాలకు ఉపయో గించారు. జయభేరి (1959), శ్రీ వెంకటేశ్వర మహాత్యం (1960), ప్రేమించి చుడు (1965) వంటి చిత్రాలతో విజయం సాధించారు. శంకరు (1950), అర్ధాంగి (1955), శ్రీ వెంకటేశ్వర మహాత్యం (1960), శాంతి నివాసం (1960), రాముడు భీముడు (1964) సహా తన భర్త నిర్మించిన చాలా సినిమాల్లో సంతకుమారి నటించారు. పద్మశ్రీ మరియు రాగిణి బ్యానర్‌లలో వారు 22 సినిమాలు చేశారు. ఆమె సుమారు 250 చిత్రాలలో నటించారు. కృష్ణ ప్రేమ, రేచుక్క, అర్ధాంగి, 'జయభేరి, ప్రేమ్‌నగర్' ఆమెకు పేరు తెచ్చిన సినిమాలు. సినిమాలలో నటించ డం మానేసిన తరువాత ఆమె మంగళంపల్లి బాలమురళీ కృష్ణ పాడే పాటలను వ్రాసి, స్వరపరిచే వారు.

మాయా బజార్ లేదా శశిరేఖా పరిణయం (1936), సారంగధర (1937), రుక్మిణీ కల్యాణం (1937),

# హైదరాబాద్‌లో దారుణం

**పక్కింటి పెంపుడు కుక్క ఇంట్లోకి వచ్చిందని దారుణంగా కొట్టిన వైనం**



**హైదరాబాద్ మే 16 (ప్రజామంటలు):**
మధురానగర్ పరిధి లోని రెహ్మత్ నగర్‌లో భార్యభర్తలను దారుణంగా కొట్టారు. పెంపుడు కుక్క ఇంట్లోకి వచ్చిందని యజమానిపై, అతని భార్యపై దాడి చేశారు. శ్రీనాథ్ పెంపుడు కుక్క ఎదురింట్లో ఉండే ధనుంజయ్ ఇంట్లోకి వెళ్లింది. దీంతో ఇద్దరి మధ్య గొడవ జరిగింది. దీంతో అదును చూసి ధనుంజయ్ తన ఇద్దరు స్నేహితులతో కలిసి శ్రీనాథ్, అతడి భార్య, పెంపుడు కుక్కపై కర్రలతో దాడి చేశారు. దీంతో శ్రీనాథ్, అతడి భార్యకు తీవ్ర గాయాలు అయ్యాయి.

## దోమల నిర్మూలతోనే
# డెంగ్యూ నివారణ



**రాయికల్ మే 16 (ప్రజామంటలు):**
దోమల నిర్మూలన తోనే డెంగ్యూ వ్యాధిని నివారించవచ్చని వద్దేలింగాపూర్ మెడికల్ ఆఫీసర్ డాక్టర్ కస్తూరి సతీష్ అన్నారు.. వద్దే లింగపూర్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో గురువారం జాతీయ డెంగ్యూ నివారణ దినోత్సవ సందర్భంగా అవగాహన ర్యాలీ నిర్వహించారు. డెంగ్యూ వ్యాధి రాకుండా పరిసరాలను ఇంటి ఆరుబయట నీరు నిలవకుండా చూసుకోవాలని, చెత్తను ఆరు బయట పారవేయకుండా కుండీలలో వేయాలని సూచించారు. పాత సామాన్లు కూలర్లు ఫ్రిజ్లలో నీరు నిలిచి దోమలు వృద్ధి చెందకుండా చర్యలు తీసుకోవాలని, మురుగుంటలలో దోమల నివారణకు చర్యలు చేపట్టాలని అన్నారు.. ఈ కార్యక్రమంలో సిహెచ్ఓ ప్రమీల, సూపర్వైజర్ శ్రీధర్ హెల్త్ అసిస్టెంట్ భూమయ్య, నర్సింగ్ ఆఫీసర్స్ మౌనిక, స్వాతి, ఫార్మసిస్టు దీపిక, ల్యాబ్ టెక్నీషియన్ రాజమణి, బ్రీడింగ్ చెక్కర్ లవ కుమార్, ఏఎన్ఎంలు, ఆశలు తదితరులు పాల్గొన్నారు. ?

## బాధిత కుటుంబానికి ఎల్ఓసి
# అందించిన ఎమ్మెల్యే కడియం






**వేలేరు మే 16 (ప్రజామంటలు):**
వేలేరు మండలంలోని గ్రామం 9 వ వార్డుకు చెందిన ఎండి సాజిద్ పాషా ( తండ్రి: యాకూబ్ పాషా) కి ఇటీవల బట్టుపల్లి సమీపంలో ప్రమాదం జరగగా హైదరాబాద్ నిమ్స్ హాస్పటల్లో చేర్పించడం జరిగింది. ఆర్థిక సహాయం కోసం వేలేరు మండల మాజీ సర్పంచ్ విజయపురి మల్లికార్జున్ గారి దృష్టికి తీసుకెళ్లగా స్థానిక ఎమ్మెల్యే కడియం శ్రీహరి శస్త్ర చికిత్స కోసం 4,00,000 (నాలుగు లక్షల రూపాయల) ఎల్.ఓ.సి. ని బాధిత కుటుంబానికి అందించారు.

## తప్పించుకుని తిరుగుతున్న దొంగ

**ఆచూకీ తెలిసినవాళ్లు పోలీసు వారికి తెలియజేయగలరు**



**జగిత్యాల మే 16 (ప్రజామంటలు):**
ఈ ఫొటోలో కనిపిస్తున్న వ్యక్తి పేరు కంభంపాటి ఏసోబు ఉరఫ్ సురేష్. ఇతడు ఖమ్మం జిల్లా మధిర రూరల్ మండలానికి చెందిన ఆత్కూరు గ్రామస్తుడు. ఇతడు జగిత్యాల జిల్లాలోని బుగ్గారం, వెల్గటూరు, ధర్మపురి మండలాల్లోని పలు గ్రామాల్లో వేసవి కాలంలో రాత్రిపూట బయట నిద్రించే వారి ఇండ్లలో దొంగతనాలు చేసి తప్పించుకుని తిరుగుతున్నాడు. అతని ఆచూకీ తెలిసినవాళ్లు పోలీసు వారికి తెలియజేయగలరు. ఆచూకీ తెలిపిన వాళ్లకి తగిన పారితోషకం ఇవ్వబడును అని సిఐ ధర్మపురి 8712656817, యస్ ఐ బుగ్గారం 8712656829 నెంబర్ లను సంప్రదించగలరని పోలీస్ లు తెలియజేశారు.



**జగిత్యాల రూరల్ మం. మోరపల్లి గ్రామంలో పెద్దమ్మతల్లి బోనాల మహోత్సవ పండగ సందర్భంగా పెద్దమ్మ తల్లిని దర్శించుకొన్న జగిత్యాల ఫాక్స్ మహిపాల్ రెడ్డి. పాల్గొన్న గ్రామ ముదిరాజ్ సంఘ పెద్దలు జంగిలి భూమయ్య, ఎస్.ఎం.సి. చైర్మన్ గంగాధర్, లింగన్న, నాయకులు గణేష్, శేఖర్, తిరుపతి గౌడ్, రమేష్, మాజీ ఉప సర్పంచ్లు ప్రకాష్, రామ్మోహన్, లింగారెడ్డి తదితరులు**

# గుంజపడుగులో పోలీసు పికెటింగ్

**• ప్రహరీ గోడ విషయంలో ఇరు కుటుంబాల మధ్య ఘర్షణ • గ్రామంలో తీవ్ర ఉద్రిక్త పరిస్థితులు**



**గొల్లపల్లి మే 15 (ప్రజామంటలు):**
గొల్లపల్లి మండలం గుంజపడుగు గ్రామంలో ఇల్లు కుటుంబాల మధ్య ఇల్లు కుటుంబాల మధ్య ఇరు కుటుంబాల మధ్య జరిగిన చిన్న గొడవ చిలికి చిలికి గాలివానగా మారింది. ఇది కుటుంబాల మధ్య ఉన్న చిన్న ప్రహరీ గోడ విషయంలో తలెత్తిన వివాదం ఇరు! కుటుంబాల మధ్య ఘర్షణకు దారి తీసింది. దీంతో గ్రామంలో తీవ్ర ఉద్రిక్త పరిస్థితులు నెలకొనగా ఘర్షణను సర్దుమనేసేందుకు పోలీసులు పీకేటింగ్ ఏర్పాటు చేశారు. రెండు కుటుంబాల మధ్య చోటు చేసుకున్న ఘంటసాల లో నిర్వర్గాలకు చెందిన పదిమందిపై కేసులు నమోదు చేసినట్లు ఎస్సై చిర్ర సతీష్ తెలిపారు ఈ సంఘటన బుధవారం మండలంలో తీవ్ర సంచలనం సృష్టించింది. కొంచెం అడుగులో ఇరు కుటుంబాల మధ్య ఘర్షణ గొల్లపల్లి మండలం లోని గుంజపడుగు లో చిన్న విషయంలో జరిన గొడవ కారణంగా గ్రామంలో ఉద్రిక్త పరిస్థితి నెలకొన్నాయి. ఎస్ఐ చిర్ర సతీష్ తెలిపిన వివరాల ప్రకారం మండలంలోని గుంజపడుగు గ్రామానికి చెందిన కళ్లెం తిరుపతి,పస్తం శారద ఇరు కుటుంబాల మధ్య ప్రహరీ గోడ ఉంది.

ఈ ప్రహరీ గోడకు సంబంధించి గత కొన్ని రోజులుగా గొడవలు జరుగుతున్నాయి. బుధవారం ఉదయం ఈ రెండు కుటుంబాల మధ్య జరిగిన గొడవ మాట మాట పెరిగి తిరుపతి శారదను అసభ్యంగా దూషించడంతో ఘర్షణకు దారితీసింది. బాధిత మహిళ కుటుంబ సభ్యులు విషయం! తెలుసుకొని తిరుపతి ఇంటి వద్దకు వెళ్లగా ఇరు కుటుంబాల మధ్య గొడవ! గొడవకు దారితీసి చివరికి! ఒకరిపై ఒకరు కర్రలతో దాడి చేసుకున్నారు ఈ ఘర్షణలో తిరుపతికి సంబంధించిన ఇల్లు ఇల్లును బాధిత మహిళ కుటుంబ సభ్యులు పాక్షికంగా ధ్వంసం చేశారు. దీంతో కోపోద్రిక్తులైన తిరుపతి కుటుంబ సభ్యులు శారద అన్నదమ్ములైన సమ్మయ్య పోశయ్య పోసేలపై దాడులు చేయగా తీవ్రంగా గాయపడ్డారు. గమనించిన కుటుంబ సభ్యులు స్థానికులు వైద్య చికిత్సల నిమిత్తం జగిత్యాల జిల్లా ప్రధాన ఆస్పత్రికి తరలించి వైద్య చికిత్సలు అందజేస్తున్నారు. క్షతగాత్రులను జగిత్యాల ఆస్పత్రికి తరలించి చికిత్స అందిస్తున్నారు. సమాచారం తెలుసుకున్న ఎస్ఐ చిర్ర సతీష్ తన సిబ్బందితో కలిసి గ్రామాని సందర్శించి ఇరు వర్గాలతో మాట్లాడి గొడవను సర్దుమనిచెందుకు ప్రయత్నించారు. అయితే రెండు వర్గాలు తమ బంధుమిత్రులతో కలిసి బాహబహికి దిగడంతో శాంతి భద్రతలను అదుపులోకి తేవడానికి పోలీస్ పికెటింగ్ ఏర్పాటు చేశారు. సంఘటన స్థలాన్ని ధర్మపురి సిఐ రామ నరసింహారెడ్డి, ఎస్ఐ చిర్ర సతీష్ పరిశీలించారు. బాధితురాలు ఇచ్చిన ఫిర్యాదు మేరకు తిరుపతి, తిరుమలేష్, శ్రీకాంత్, తోపాటు ఇరు వర్గాల చెందిన మరో ఏడుగురి పై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

# జాతీయ డెంగ్యూ దినోత్సవ ర్యాలీ

**- థీమ్-డెంగ్యూ నివారణ - సురక్షితమైన రేపటి కోసం మన బాధ్యత**




**జమ్మికుంట మే 16 (ప్రజామంటలు):**
జాతీయ డెంగ్యూ దినోత్సవం సందర్భంగా ఈరోజు జమ్మికుంట మండలం వావిలాల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోని ఆరోగ్య ఉప కేంద్రాల లో వైద్య సిబ్బంది జాతీయ డెంగ్యూ దినోత్సవం ర్యాలీ నిర్వహించడం జరిగింది ఈ సందర్భంగా వైద్య సిబ్బంది ప్రజలకు డెంగ్యూ వ్యాధిపై అవగాహన కల్పించడం జరిగింది భారతదేశంలో మే 16న జాతీయ డెంగ్యూ దినోత్సవం జరుపుకుంటారు. ఏడిస్ దోమ కాటు వల్ల డెంగ్యూ వస్తుంది. జ్వరాలు ఎక్కువగా దోమల వల్ల వస్తుంటుంది. కాబట్టి ముందు వాటిని తరిమేయాలి. ఇంట్లోకి రాకుండా దోమ తెరలు వాడాలి,చిన్న చిన్న జాగ్రత్తలతో డెంగీ, మలేరియా, చికన్ గున్యా లాంటి జ్వరాలు రాకుండా ఉండాలంటే తొలుత దోమలను పూర్తిగా నియంత్రించాలి. దోమలను పారదోలే మందులను ఉపయోగించాలి. సాయంత్రం వేళల్లో ఇంట్లోకి దోమలు కాకుండా కిటికీలు, తలుపులు మూసి ఉంచాలి. ఇంటి చుట్టూ పరిసరాలను ఎప్పటికప్పుడూ క్లీన్ చేసుకోవాలి. పాత టైర్లు, కొబ్బరి చిప్పలు, ప్లాస్టిక్ వ్యర్థాలు లేకుండా చూసుకోవాలి. పాత సామాన్లు ఎప్పటికప్పుడు క్లీన్ చేసుకోవాలి. పూలకుండీలు, డ్రమ్ములు, డబ్బాల్లో నీటిని ఎప్పటికప్పుడు క్లీన్ చేస్తుండాలి. తాజానీటిని కూడా కాచి చల్లార్చి తాగాలి. నీటి ద్వారే ఎక్కువ సమస్యలు వస్తుంటాయి. కాబట్టి శుద్ధమైన నీటినే తాగాలి. ఈ అవగాహన ర్యాలీలో ఎంఎల్ హెచ్ పి డాక్టర్స్ ఫర్హానుద్దీన్, కార్తీక్, మహోన్నత, హిమబిందు, చందన, సంధ్యారాణి కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ శంకర్ రెడ్డి సూపర్వైజర్స్ రత్నకుమారి, అరుణ, స్వరూప, సదానందం ఆరోగ్య శాఖ సిబ్బంది మరియు ఆశాలు తదితరులు పాల్గొన్నారు.

## టీపీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్‌ని
# కలసిన తుమ్మెటి



**జమ్మికుంట మే 16 (ప్రజామంటలు):**
గురువారం హైదరాబాద్ గాంధీభవన్లో టీపీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ ఎమ్మెల్సీ మహేష్ కుమార్ గౌడ్ గారిని జమ్మికుంట మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ తుమ్మెటి సమ్మిరెడ్డి, హుజురాబాద్ పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు సొల్లు బాబు, జమ్మికుంట బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు కరీంనగర్ పార్లమెంట్ కోఆర్డినేటర్ మొలుగురి సదయ్య, తిరుపతి శ్రీనివాస్ గాంధీభవన్లో మర్యాదపూర్వకంగా కలవడం జరిగింది. పలు సమస్యలను దృష్టికి తీసుకెళ్లినట్టు తుమ్మెటి తెలిపారు.

# కాంగ్రెస్ పార్టీ రైతు వ్యతిరేక విధానాలకు నిరసనగా బిఆర్ఎస్ పార్టీ ధర్నా



**జగిత్యాల మే 16 (ప్రజామంటలు):**
పట్టణంలో ఆర్డిఓ కార్యాలయం వద్ద బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు కేసిఆర్ పిలుపు మేరకు కాంగ్రెస్ ప్రభుత్వం రైతు వ్యతిరేక చర్యలకు నిరసనగా రైతుల పక్షాన రైతు ధర్నా కార్యక్రమం చేపట్టి, ఆర్డిఓ కార్యాలయంలో సంబంధిత అధికారికి వినతి పత్రం అందజేసిన జగిత్యాల ఎమ్మెల్యే డా సంజయ్ కుమార్, జెడ్పీ చైర్ పర్సన్ దావా వసంత. ఈ కార్యక్రమంలో మండల, పట్టణ పార్టీ అధ్యక్షులు,కార్యవర్గ సభ్యులు, ప్రజా ప్రతినిదులు, రైతు నాయకులు, రైతులు, బిఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు. ఎమ్మెల్యే డా సంజయ్ కుమార్ మాట్లాడుతూ 2014 లో కాంగ్రెస్ ప్రభుత్వం 25 లక్షల మెట్రిక్ టన్నులు కొనుగోలు చేస్తే కేసిఆర్ గొప్ప ఆలోచన కాళేశ్వరం ప్రాజెక్ట్ నిర్మాణం, మిషన్ కాకతీయతో, 24 గంటల కరెంటు, రైతుబంధు, సకాలంలో ఎరువులు పంపిణీ రైతన్నలకు చేయటం వల్ల 2022-23 లో 1 కోటి 6 లక్షలు మెట్రిక్ టన్నుల వరి ధాన్యం దిగుబడి వచ్చింది ప్రభుత్వం కొనుగోలు చేసిందని అన్నారు.గతంలో ఆంధ్ర అన్నపూర్ణ అని పిలిచేవారని నేడు పంజాబ్ తర్వాత తెలంగాణ వరి ధాన్యం దిగుబడి లో రెండవ స్థానంలో ఉంది. బీడు గా ఉన్న తెలంగాణ ను పచ్చగా మార్చిన ఘనత కేసిఆర్ కి దక్కుతుందన్నారు. కాకతీయుల తర్వాత చెరువులు తవ్వింది కేసిఆర్ మాత్రమేన న్నారు. 26 లక్షల చెరువులను 5400 కోట్లతో బాగు చేసుకున్నామని గుర్తు చేశారు. భూగర్భ జలాలు పెరిగి 50 లక్షల ఆయకట్టు స్థిరీకరణ అయింది. కాంగ్రెస్ ప్రభుత్వం లో రెండు పంటలు గడిచాయి..ధాన్యం కొనుగోలులో అధికారులు, ప్రభుత్వం నిర్లక్ష్యం స్పష్టంగా కన్పిస్తుందన్నారు. రైతులు ప్రైవేటు వ్యక్తులకు,మిల్లర్లకు క్వింటాల్ 1800 చొప్పున విక్రయిస్తున్నారు.15 వేలు రైతు భరోసా,కౌలు రైతులకు ఏమి ఇస్తారు చెప్పాలని డిమాండ్ చేశారు.రైతు రుణ మాఫీ కోసం బ్యాంక్ ల వద్ద అప్పు కోసం చూడడం సిగ్గు చేటు అన్నారు. కేసిఆర్ ప్రభుత్వం రైతు పక్షపాతన్నారు. రైతు భీమా తో రైతులకు,కుటుంబాలకు భరోసా ఇచ్చారన్నారు. మళ్ళీ నారు పోసే రోజులు వస్తున్నాయి. సాగు నీరు అందించే పరిస్థితి లేదని ఆవేదన వ్యక్తం చేశారు.తెలంగాణ రైతాంగం కాంగ్రెస్ పార్టీ కి గుణ పాఠం చెప్తారన్నారు. రైతుల పక్షాన ప్రశ్నిస్తాం అని, వారికి అండగా ఉంటాం అని ఎమ్మెల్యే అన్నారు. జెడ్పీ చైర్ పర్సన్ మాట్లాడుతూ కాంగ్రెస్ గెలిచింది అబద్దాల హామీలతో ఎంపి ఎన్నికలు అయినా వెంటనే డబ్బాలో ఓట్లు పడ్డ తర్వాత సన్న వడ్లకే 500 బోనస్ అనడం తో రైతులను మోసం చేశారు రేవంత్ రెడ్డి రాహుల్ గాంధీ, సిఎం రేవంత్ రెడ్డి, జీవన్ రెడ్డి ప్రతి పంటకు బోనస్ ఇస్తాం అన్నారు అని గుర్తు చేశారు. బస్సు యాత్ర తో ఎండిన పంట పొలాలు కేసిఆర్ పరిశీలిస్తూ రైతులకు అండగా ఉంటే రేవంత్ రెడ్డి ఐపీఎల్ మ్యాచ్ లు చూస్తూ ఎంజాయ్ చేయటం చాలా బాధాకరమన్నారు. కేసిఆర్ రైతులకు ఇబ్బంది లేకుండా కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు.చేసి త్వరిత గతిన ధాన్యం తరలింపు చేసి ఖాతాల్లో నగదు జమ చేశారన్నారు. గతంలో ఉమ్మడి రాష్ట్రంలో పెట్టుబడి కోసం అప్పులు చేస్తే తెలంగాణ రాష్ట్రంలో రైతు రాజు గా మారి ఇతరులకు అప్పు ఇచ్చే పరిస్థితి తీసుకువచ్చింది కేసిఆర్ అన్నారు.





## కిడ్నీలు పాడై ఆపదలో ఉన్న కుటుంబానికి
# 'సత్య సాయి సేవా సమితి' చేయూత



**జగిత్యాల మే 16 (ప్రజామంటలు):**
స్థానిక బుడగ జంగాల కాలానికి చెందిన నూనె తిరుపతి కి రెండు కిడ్నీలు పాడయిపోయాయి, కిడ్నీ మార్పిడి చేయాలనీ డాక్టర్లు చెప్పడంతో తన భార్య తన కిడ్నీ ఇవ్వడానికి సిద్ధమయ్యింది. ప్రభుత్వం నుండి ఆపరేషన్ ఖర్చు సాంక్షన్ అయినప్పటికీ, ఇతర ఖర్చులకు, హైదరాబాద్ హాస్పిటల్ లో 2 నెలలు ఉండవలసి వస్తుంది కాబట్టి దాదాపు ఇంకొక లక్ష రూపాయలపైన తనకు అవసరం వుంది. ఆర్థికంగా ఎటువంటి ఆధారం లేకపోవడంతో వారు సత్యసాయి సంస్థ సహకారాన్ని కోరడం జరిగింది. భగవానుని అనుగ్రహ ఆశీస్సులతో "శ్రీ సత్యసాయి సేవా సమితి, జగిత్యాల" ఆధ్వర్యంలో భక్తులందరి సహకారంతో రూపాయలు 19,100 ను ఈ రోజు వారికి అందచేయడం జరిగింది. వారికి తక్షణ సహాయంగా ఒక నెల కు కావలసిన బియ్యం తదితర నిత్యావసర వంట సరుకులని అందించడం జరిగింది. త్వరగా ఆ కుటుంబం కోలుకొని మంచి పరిస్థితులు కలగాలని , వారికీ అలాగే సహకరించిన భక్తులందరికీ సత్యసాయి భగవానుని దివ్య అనుగ్రహ ఆశీస్సులు సంపూర్ణంగా ఉండాలని అందరినీ ఇంట వెంట జంట కంట ఉండి నిత్యం కాపాడాలని మనసారా ప్రార్థిస్తున్నారు. కార్యక్రమంలో సంస్థ తరపున కన్వీనర్ బట్టు రాజేందర్, చిటుమల్ల లక్ష్మీనారాయణ, వూటూరి భాస్కర్ పాల్గొన్నారు.

# ఎపి ఫలితాలతో దేశం షాక్ అవుతుంది

- మళ్లీ విజయం వైకాపాదే అన్న జగన్ • గతం కన్నా ఎక్కువ సీట్లు సాధిస్తున్నాం
- ఐప్యాక్ ప్రతినిధులతో సరదా సమావేశంలో వెల్లడి





**విజయవాడ,మే16:** ఆంధ్రప్రదేశ్‌లో మరోసారి వైఎస్సార్‌సీపీ ప్రభంజనం ఖాయమని, మళ్లీ అధికారంలోకి రాబోతోందని ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అన్నారు. రానున్న ఎన్నికల ఫలితాలపై జగన్ స్పందించారు. మళ్లీ మనదే అధికారం అన్నారు. గురువారం మధ్యాహ్నం ఐప్యాక్ ప్రతినిధులతో భేటీ అయిన సీఎం జగన్ ఎన్నికల ఫలితాల్ని అంచనా వేశారు. మళ్లీ అధికారంలోకి వస్తున్నాం. మరోసారి చరిత్ర సృష్టించబోతున్నాం. 2019లో 151 సీట్లు, 22 ఎంపీ సీట్లు గెలిచాం. ఈసారి గతంలో కంటే ఎక్కువ సీట్లే గెలుస్తాం. ఏపీలో వైఎస్సార్‌సీపీ ప్రభంజనం సృష్టించ బోతోంది. జూన్4వ తేదీన రాబోయే ఏపీ ఫలితాలు చూసి దేశం షాక్ అవుతుంది. ఫలితాల తర్వాత దేశం మొత్తం మనవైపే చూస్తుందని అన్నారు. ప్రశాంత్ కిషోర్ ఆలోచించలేనన్ని సీట్లు వస్తాయి. ప్రశాంత్ కిషోర్ చేసేది ఏమీ లేదు. అంతా టీమే చేస్తుంది. వచ్చే ప్రభుత్వంలో ఐదేళ్లపాటు ప్రజలకు ఇంకా ఎక్కువ మేలు చేద్దాం. రానున్న రోజుల్లో ఈ ప్రయాణం ఇలాగే కొనసాగుతుందని ఐప్యాక్ ప్రతినిధులతో సీఎం జగన్ అన్నారు. ఏపీ సార్వత్రిక ఎన్నికల్లో వైఎస్సార్‌సీపీ కోసం పొలిటికల్ కన్‌స్టలెన్సీగా ఐప్యాక్ పని చేసిన సంగతి తెలిసిందే.

గురువారం మధ్యాహ్నం బెంజిసర్కిల్‌లో ఉన్న ఇండియన్ పొలిటికల్ యాక్షన్ కమిటీ కార్యాలయానికి వెళ్లిన సీఎం జగన్.. సుమారు అరగంటపాటు అక్కడి ప్రతినిధులతో మాట్లాడారు. ఈ సందర్భంగా ఐ-ప్యాక్ ప్రతినిధులతో సీఎం జగన్ టీం సభ్యులతో సెల్ఫీలు దిగుతూ కాసేపు సరదాగా గడిపారు.

## ఇక్ఫాయ్ వర్సిటీలో విద్యార్థినిపై యాసిడ్ దాడి

**హైదరాబాద్,మే16:** కాలేజీలో జరుగుతున్న ఓ వేడుకలో విద్యార్థినిపై యాసిడ్‌తో దాడి చేసిన సంఘటన హైదరాబాద్‌లోని ఇక్ఫాయ్ యూనివర్సిటీలో సంభవించింది. ఇక్ఫాయ్ యూనివర్సిటీలోని ఓ కాలేజీలో వేడుకలు జరుగుతుండగా రంగు నీళ్లతో ఆటలు ఆడుకుంటున్నారు. రంగు నీళ్లకు బదులుగా ఓ బాకెట్ లో యాసిడ్ పోసిన కొందరు విద్యార్థులు లేఖఅనే విద్యార్థినిపై పోయడంతో ఆమె తీవ్రంగా గాయపడ్డారు. వెంటనే ఆమెను స్థానిక ఆస్పత్రికి తరలించారు. ప్రస్తుతం ఆమె ఐసియులో చికిత్స పొందుతుందని ఆస్పత్రి వర్గాలు వెల్లడించాయి. ఇంకా పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది. పోలీసులు ఘటనా స్థలానికి చేరుకొని కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. కావాలని సదురు విద్యార్థినిపై యాసిడ్ దాడి చేసి ఉంటారని అనుమానాలు వ్యక్తమవుతున్నాయి.

## ఇండోర్ జాతీయ రహదారిపై ఘోర రోడ్డు ప్రమాదం

### ప్రమాదంలో 8 మంది దుర్మరణం

**అహ్మదాబాద్,మే16:** దేశంలో రోడ్డు ప్రమాదాలు రోజురోజుకు పెరిగిపోతున్నాయి. ఓవర్‌టెక్, మద్యం తాగి నడపడం, అతి వేగం తదితర కారణాల వల్ల రోడ్డు ప్రమాదాలు చోటు చేసుకుంటున్నాయి. ఈ ప్రమాదాల వల్ల ఎందరో అమాయకులు బలవుతున్నారు. కుటుంబాలు చిన్నభిన్నమవుతున్నాయి. తాజాగా గురువారం మధ్యప్రదేశ్‌లో ఘోర రోడ్డు ప్రమాదం చోటు చేసుకుంది. ఇండోర్-అహ్మదాబాద్ జాతీయ రహదారిపై జరిగిన ఈ ప్రమాదంలో 8 మంది మరణించారు. విషయం తెలుసుకున్న పోలీసులు హుటాహుటిన ఘటనా స్థలానికి చేరుకున్నారు. మృతదేహాలను పోస్టుమార్టం నిమిత్తం ఆస్పత్రికి తరలించారు. ఈ ప్రమాదంలో ఒకరికి గాయాలు కాగా, అతడిని చికిత్స నిమిత్తం ఆస్పత్రికి తరలించారు.పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. అర్ధరాత్రి గుర్తుతెలియని వాహనం, జీపు ఢీకొనడంతో ఈ ప్రమాదం జరిగింది. ఇండోర్-అహ్మదాబాద్ జాతీయ రహదారిపై ఘటాబిలౌడ్ సమీపంలో జీపు గుర్తు తెలియని వాహనాన్ని ఢీకొట్టిందని అదనపు పోలీసు సూపరింటెండెంట్ రూపేష్ కుమార్ ద్వివేది తెలిపారు.ప్రమాదం తర్వాత డ్రైవర్ పరారీ అయితే ప్రమాదం తర్వాత డ్రైవర్ సంఘటన స్థలం నుండి పారిపోయాడని, అతన్ని పట్టుకునేందుకు గాలిస్తున్నామని పోలీసులు తెలిపారు. ప్రమాదానికి సంబంధించి సమీపంలో ఉన్న సీసీ ఫుటేజీలను పరిశీలిస్తున్నారు పోలీసులు. ప్రమాదం జరిగిన వివరాలను పోలీసులు స్థానికులను అడిగి తెలుసుకుంటున్నారు. ప్రమాదంలో గాయపడిన వ్యక్తి వాంగ్మూలం వచ్చిన తర్వాతే ఈ ప్రమాదం ఎలా జరిగిందో స్పష్టమవుతుంది.

## మాధవీలత కేసులో కీలక పరిణామం

### ఎంఐఎం నేతపై మొగల్‌పురాలో కేసు

**హైదరాబాద్,మే16:** హైదరాబాద్ లోక్‌సభ బీజేపీ అభ్యర్థి కొంపెల్ల మాధవి లత కేసులో మరో కీలక పరిణామం చోటుచేసుకుంది. ఈ అంశంపై తాజాగా ఎంఐఎం నేతలపై కేసు నమోదైంది. మాధవి లత అనుచరుడు నసీం ఇచ్చిన ఫిర్యాదు మేరకు మొగల్‌పురా పోలీసులు కేసు నమోదు చేశారు. ఈ క్రమంలో పలుసెక్షన్ల కింద కేసు నమోదు చేసినట్లు అధికారులు వెల్లడించారు.

లోక్‌సభ ఎన్నికల సందర్భంగా పోలింగ్ బూత్ లను పరిశీలించడానికి వెళ్లిన మాధవి లతపై యాకత్ పూర ఎంఐఎం ఇంఛార్జ్ యాసిర్ అర్ఫాత్ దాడి చేసేందుకు ప్రయత్నించారని నసీం అన్నారు. అంతేకాదు ఆమె కారులో వెళ్తున్న క్రమంలో కూడా పలువురు ఎంఐఎం నేతలు వెంట పడి దాడి చేసేందుకు ప్రయత్నించారని తెలిపారు. దీంతోపాటు బీబీ బజార్‌లో మాధవి లతను 100 మంది ఎంఐఎం నాయకులు ముట్టడించారని తెలిపారు. ఈ నేపథ్యంలో వీరందరికీ పోలీసులు 41 ఇ-సూఇ నోటీసులు జారీ చేయనున్నారు. రోవైపు హైదరాబాద్ లోక్‌సభ నియోజక వర్గంలో భారీ రిగ్గింగ్ జరిగిందని కొన్ని ప్రాంతాల్లో రీపోలింగ్ జరపాలని మాధవి లత వ్యాఖ్యానించారు. ఈ నియోజకవర్గంలో రిగ్గింగ్‌పై ఫిర్యాదులు చేసినా పోలీసులు మౌనంగా ప్రేక్షకపాత్ర వహిస్తున్నారని ఆమె ఆరోపించారు. 16 ఏళ్ల బాలిక రెండుసార్లు ఓటు వేయడానికి ప్రయత్నించిందని, కానీ ఎటువంటి చర్య తీసుకోలేదని అన్నారు.

## ప్రజావ్యతిరేకతను మూటకట్టుకున్న కాంగ్రెస్

### గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికల సమావేశంలో ఈటెల

**నల్లగొండ,మే16:** అతి తక్కువ సమయంలో ప్రజా వ్యతిరేకత మూటగట్టుకున్న ముఖ్యమంత్రి రేవంత్ అంటూ ఈటల రాజేందర్ తీవ్రంగా విమర్శించారు. కాంగ్రెస్ ప్రభుత్వంపై ప్రజలు ఇప్పటికే విశ్వాసం కోల్పోయారని తీవ్రంగా వ్యాఖ్యానించారు. అసెంబ్లీ, లోక్‌సభ ఎన్నికలు ముగిశాయి. త్వరలోనే వరంగల్-నల్గొండ-ఖమ్మం పట్టభద్రుల ఎమ్మెల్సీ ఉపఎన్నిక జరగనుంది. ఈ ఎన్నికల్లో బీజేపీ తరఫున గుజ్జుల ప్రేమేందర్ రెడ్డి బరిలో ఉన్నారు. ఆయన తరఫున పార్టీకి చెందిన కీలక నేతలు ప్రచారం నిర్వహిస్తున్నారు. నల్గొండ జిల్లా కేంద్రంలో గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికల సన్నాహక సమావేశం



జరిగింది. ఈ సన్నాహక సమావేశానికి ఈటల రాజేందర్ హాజరై.. కాంగ్రెస్‌పై విరుచుకుపడ్డారు. తెలంగాణ ప్రజల పరిస్థితి పెనం నుంచి పొయ్యిలో పడ్డట్టయ్యిందన్నారు. కేసీఆర్‌పై ఉన్న వ్యతిరేకతతోనే కాంగ్రెస్‌కు ఓటేశారన్నారు. కాంగ్రెస్ నేతల అవినీతికి, దందాలకు అడ్డులేదని.. ఉమ్మడి నల్గొండ, ఖమ్మం, వరంగల్ పట్టభద్రుల ఎమ్మెల్సీ బీజేపీ అభ్యర్థిగా గుజ్జుల ప్రేమేందర్ రెడ్డిని గెలిపించాలని పట్టభద్రులను విజ్ఞప్తి చేశారు. ప్రశ్నించే గొంతుక లేకుంటే అధికార పక్షానిదే ఏకపక్షం అవుతుందని ఈటల రాజేందర్ పేర్కొన్నారు.

## విద్యుత్ ట్రాన్స్ఫార్మర్‌కు తగిలి మేక మృతి



**మహాదేవపూర్ మే 16 (ప్రజామంటలు):** జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహాదేవపూర్ మండల కేంద్రంలోని దామర చెరువు సమీపంలో పంట పొలాలు కోయడంతో మేకల కాపరి మేత కోసం మేకలను తీసుకువెళ్లగా మేకల బాపుకు చెందిన మేక విద్యుత్ ట్రాన్స్ఫార్మర్ తగిలి మృతి చెందింది.యజమాని మాట్లాడుతూ విద్యుత్ ట్రాన్స్ఫార్మర్ కిందికి ఉండడంతో ఈ ఘటన జరిగిందని అన్నారు. వెంటనే విద్యుత్ శాఖ అధికారులకు సమాచారం ఇవ్వగా వాళ్ళు విద్యుత్ సరఫరా నిలిపి వేశారు. మండల కేంద్రంలో పంట పొలాలలోనీ విద్యుత్ ట్రాన్స్ఫార్మర్‌లకు తగిలి నెలరోజుల వ్యవధిలోనే కాపరబోయిన మహేందర్‌కు చెందిన సుమారు 50 వేల రూపాయల బర్రె బుజ్జన్న కు చెందిన 80 వేల రూపాయల ఎద్దు మృతి చెందింది ఇలాంటి సంఘటనలు జరుగు తున్న విద్యుత్ అధికారులు పంట పొలాలలో కిందికి ఉన్న ట్రాన్స్ఫార్మర్లకు ఎలాంటి రక్షణ చర్యలు తీసుకోకపోవడం విద్యుత్ అధికారుల నిర్లక్ష్యం వల్లనే ఇలాంటి సంఘటనలు జరిగి మూగజీవులు మృత్యువాత పడడంతో పలువురు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. అధికారులు స్పందించి తమకు న్యాయం చేయాలని బాధితులు కోరారు.

## ధాన్యానికి 500 బోనస్ ఇవ్వాలి

**సన్న రకాలకే బోనస్ ఇస్తామంటే రైతులను మోసం చేయటమే**

**మండిపడ్డ ఎమ్మెల్యే డా. సంజయ్‌కుమార్**



**జగిత్యాల జిల్లా ప్రతినిధి మే 16 (ప్రజామంటలు):** జగిత్యాల పట్టణంలో ఆర్ డి ఓ కార్యాలయం వద్ద బి ఆర్ ఎస్ పార్టీ అధ్యక్షులు కేసిఆర్ పిలుపు మేరకు కాంగ్రెస్ ప్రభుత్వం రైతు వ్యతిరేక చర్యలకు నిరసనగా రైతుల పక్షాన రైతు ధర్నాలో పాల్గొన్న ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్‌కుమార్, జడ్పీ ఛైర్‌పర్సన్ దావ వసంత బారాస పార్టీ శ్రేణులు ధర్నా నిర్వహించినారు. ఆర్ డి ఓ కార్యాలయంలో వినతి పత్రం అందజేశారు. ధాన్యానికి 500 బోనస్ ఇవ్వాలని, సన్న రకాలకే బోనస్ ఇస్తామంటే రైతులను మోసం చేయటమేనని ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్‌కుమార్ మండిపడ్డారు. ధాన్యం కొనుగోళ్లు చేపట్టాలని, రుణమాఫీ చేయాలని డిమాండు చేశారు.

## బోనస్ ఓ బోగస్

**సన్న వడ్లు పండిస్తేనే రూ. 500 బోనస్**

**సీఎం ప్రకటించడం, రైతులను కాంగ్రెస్ ప్రభుత్వం దగా**

**వల్లెపు రమేష్ టిఆర్ఎస్ నాయకులు**

**భీమదేవరపల్లి మే 16 (ప్రజామంటలు):**



సన్న వడ్లు పండిస్తేనే రూ. 500 బోనస్ అని సీఎం రేవంత్ రెడ్డి ప్రకటించడం రైతులను మరో సారి కాంగ్రెస్ ప్రభుత్వం దగా చేసినట్లేనని బిఆర్ఎస్ నాయకులు వల్లేపు రమేష్ అన్నారు. ఆరు వాగ్దానాలలో కేవలం రెండు వాగ్దానాలు మాత్రమే పూర్తిస్థాయిలో అమలు చేసి మిగతా వాగ్దానాలను మసి పూసి మారేడు కాయ చేసినట్లుగా కాంగ్రెస్ ప్రభుత్వం వ్యవహరిస్తుందని మండిపడ్డారు. ఇదే వాగ్దానం ఎన్నికలకు ముందు చేస్తే కాంగ్రెస్ పార్టీ గల్లంతు అయ్యేదని అన్నారు. తెలంగాణ రాష్ట్రంలో 90 శాతం మంది రైతులు దొడ్డు రకాలను మాత్రమే పండిస్తారని అన్నారు. కేవలం 10 శాతం సన్న రకాలు పండించే రైతులకు మాత్రమే 500 రూపాయల బోనస్ ఇస్తామని ప్రకటించడం హాస్యాస్పదమని అన్నారు. ఇప్పటికైనా ప్రజలు కాంగ్రెస్ ప్రభుత్వ బూటకపు హామీలను నమ్మొద్దని అన్నారు.

## డిగ్రీ అడ్మిషన్లకై దోస్త్ సహాయక కేంద్రం ఏర్పాటు



**జగిత్యాల మే 16 (ప్రజామంటలు):** తెలంగాణ రాష్ట్రంలోని ఇంటర్మీడియట్, తత్సమాన పరీక్షలు పాసైన విద్యార్థినీ, విద్యార్థులందరూ డిగ్రీలో ప్రవేశాల కొరకై దోస్త్ (డిగ్రీ ఆన్లైన్ సర్వీసెస్ తెలంగాణ) ద్వారా దరఖాస్తు చేసుకోవాలని, రిజిస్ట్రేషన్లు ప్రారంభమయ్యాయని స్థానిక ప్రభుత్వ ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాల ప్రిన్సిపాల్, జిల్లా దోస్త్ అడ్మిషన్ల కో ఆర్డినేటర్ డాక్టర్ అరిగెల అశోక్ ఒక ప్రకటనలో పేర్కొన్నారు. జగిత్యాల జిల్లాలోని విద్యార్థులందరూ ఈ సహాయక కేంద్ర వసతిని వినియోగించుకొని, ఎలాంటి సాంకేతిక సమస్యలు గానీ, ఇతర సమస్యలు గానీ తలెత్తినట్లైతే 98484 15835 (ప్రిన్సిపాల్), 98855 88419 (అకాడమిక్ కో ఆర్డినేటర్, ఎన్ సందీప్), 99632 87177 (టెక్నికల్ అసిస్టెంట్, గణేష్) లను సంప్రదించగలరని పేర్కొన్నారు. మొదటి విడత వెబ్ ఆప్షన్లు మే 20 నుండి ప్రారంభమవుతాయని, మొదటి విడత సీట్ల కేటాయింపు వివిధ కళాశాలలకు జూన్ 6న ఉంటుందని, తర్వాత రెండవ విడత సీట్ల కేటాయింపు జూన్ 6 నుండి, మూడవ విడత జూన్ 19 నుండి ఉంటాయని, జూలై 8వ తేదీ నుండి మొదటి సంవత్సరం తరగతులు ప్రారంభమవుతాయని పేర్కొన్నారు. కావున విద్యార్థులందరూ ఈ సదుపాయాన్ని వినియోగించుకోవాలని ఆయన పేర్కొన్నారు.

## అప్రమత్తతతోనే డెంగ్యూ వ్యాధి నివారణ

**మండల వైద్యాధికారి డాక్టర్ నరేష్**



**గొల్లపెల్లి మే 16 (ప్రజామంటలు):** అవగాహన, అప్రమత్తత తోనే అంటువ్యాధులను దూరం చేసుకోవచ్చని మండల వైద్యాధికారి డాక్టర్ సి. నరేష్ అన్నారు. గురువారం మండల కేంద్రంలో నిర్వహించిన జాతీయ డెంగ్యూ నివారణ అవగాహన ర్యాలీని ప్రారంభించారు. ఈ సందర్భంగా వైద్యాధికారి మాట్లాడుతూ సీజనల్ వ్యాధులలో అంటూ వ్యాధులు అతి భయంకరమైనవి, అందులో డెంగ్యూ పై ప్రజలు అప్రమత్తతతో ఉండేలా చూడాలన్నారు. దోమకాటుతో వచ్చే ఈ వ్యాధి నివారణకు తీసుకోవాల్సిన జాగ్రత్తలపై ప్రజలకు ముందే అవగాహన కల్పించాలని పేర్కొన్నారు. ముఖ్యంగా ఇంటి పరిసర ప్రాంతాల్లో పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవాలని, మురుగునీరు నిల్వ ఉండకుండా చూసుకోవాలని, చెడిపోయిన వస్తువులను నిలువ ఉంచుకోవద్దని సూచించారు. ప్రతి శుక్రవారం డ్రైడే గా పాటించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో వైద్యాధికారి డాక్టర్ సి నరేష్, సిహెచ్ఓ గట్టు శ్రీధర్, ఎం.ఎల్.హెచ్.పి. లు సూపర్ వైజర్లు రమేష్, నరేందర్, శారద లత, ఏఎన్ఎంలు, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

## పార్లమెంట్ కో ఆర్డినేటర్‌ల సమావేశం

**కరీంనగర్ పార్లమెంట్ కో ఆర్డినేటర్ మోలుగురి సదయ్య**



**జమ్మికుంట మే 16 (ప్రజామంటలు):** గురువారం హైదరాబాద్ గాంధీ భవన్ లో కాంగ్రెస్ పార్టీ అన్ని పార్లమెంట్ సెగ్మెంట్ లలో పార్లమెంట్ కోఆర్డినేటర్లతో పోస్ట్ ఎలక్షన్ ఫీడ్ బ్యాక్ సమావేశం నిర్వహించారు. పార్లమెంట్ కోఆర్డినేటర్స్ తో తెలంగాణ కాంగ్రెస్ ఇన్చార్జి దీపాదాస్ మున్సి ఆధ్వర్యంలో ఈ సమావేశం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో ఎలక్షన్ మేనేజింగ్ మేనేజ్మెంట్ కమిటీ కన్వీనర్ కపిలవాయి దిలీప్ కుమార్, ఎమ్మెల్సీ బల్మూరి వెంకట్, మాజీ మంత్రి పుష్పలీల, ఎమ్మెల్సీ రాములు నాయక్, టీపీసీసీ వైస్ ప్రెసిడెంట్ వినోద్ రెడ్డి, ప్రొఫెసర్ కత్తి వెంకటస్వామి పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో కరీంనగర్ పార్లమెంట్ కోఆర్డినేటర్ మెలుగూరి సదయ్య కోఆర్డినేషన్ చేసిన పనులు పార్లమెంట్ ఆర్గనైజేషన్ గురించి కమిటీ ముందు తెలియజేశారు. కమిటీ నివేదిక దీపాదాస్, టీపీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ మహేష్ కుమార్ లకు అందజేశారు.

## కేసు నమోదు, రిమాండ్‌కు తరలింపు

**గొల్లపల్లి మే 16 (ప్రజామంటలు):**



గొల్లపల్లి మండలము గుంజపడుగు గ్రామా నికి చెందిన పస్తం శారద భర్త భీమయ్య ఇచ్చిన ఫిర్యాదు మేరకు కళ్లెం తిరుపతి, కళ్లెం తిరుమలేష్ మరి కొంత మందిపై కేసు నమోదు చేశారు. కేసు దర్యాప్తులో భాగంగా గురువారం కళ్లెం తిరుపతి (తండ్రి రాజారాం,48 సం.) కళ్లెం తిరుమలేష్ (తండ్రి: తిరుపతి 28 సం.) గ్రామం: గుంజపడుగు. లను కోర్టులో హాజరు పరిచి రిమాండ్ కు తరలించారు. గొల్లపల్లి మండలంలో ఎవరైనా చట్ట వ్యతిరేక కార్యక్రమాలకు పాల్పడినట్లయితే వారిపై చట్టపరమైన చర్యలు ఉంటాయని ఎస్సై సిహెచ్. సతీష్ తెలిపారు.

# రుణమాఫీ పథకం విధివిధానాలపై కసరత్తు

- ఖరీఫ్ నుండి అమలు అయ్యే పంటల భీమా
- పథకం అమలుపై రైతులు, రైతు సంఘాలతో చర్చలు
- అధికారులతో సమీక్షించిన మంత్రి తుమ్మల

**హైదరాబాద్,మే16:** రుణమాఫీ పథకం విధివిధానాలపై మంత్రి తుమ్మల నాగేశ్వరరావు అధికారులతో చర్చించారు. ఖరీఫ్ 2024 నుండి అమలు అయ్యే పంటల భీమా విధివిధానాలపై దిశా నిర్దేశం చేశారు. టెండర్లలో పేర్కొనే నిబంధనలు, ముందుకు వచ్చే కంపెనీలకు ఉన్న అర్హతలు.. మున్నగునవన్నీ ఒకటికి రెండు సార్లు పరిశీలించుకొని, రైతులు పంటనష్టపోయిన సందర్భంలో ఈ భీమా పథకం వారిని ఆదుకొనే విధంగా ఉండాలని మంత్రి తెలిపారు. పథక అమలుకు ఆదర్శ రైతులు, రైతు సంఘాల ప్రతినిధులతో ఉమ్మడి జిల్లా ప్రాతిపదికన సమావేశాలు నిర్వహించి వారి అభిప్రాయాలను కూడా పరిగణలోనికి తీసుకోవాల్సిందిగా సూచించారు.

మరోవైపు.. పచ్చిరొట్ట విత్తనాలను సబ్సిడీపై సరఫరాకు విధివిధానాల రూపకల్పన చేశారు. వెంటనే సరఫరా ప్రారంభించి, సరఫరాలో ఎక్కడా లోటుపాట్లు లేకుండా చూడగలరని టీఎస్ సీడ్స్ అధికారులకు దిశానిర్ధేశం చేశారు. మొదటి విడత పంటనష్ట పరిహారం రూ.15 కోట్లు పంపిణీ పూర్తయినందున, రెండోవిడత ఏప్రిల్ మాసములో, మూడోవిడత మే మాసములో జరిగిన పంట నష్ట వివరాల సమర్పణకు ఆదేశాలు ఇచ్చారు. ఇదిలా ఉంటే.. మట్టి నమూనా పరీక్షా కేంద్రాల సామార్థ్యం అనుసరించి, వెంటనే రైతుల విజ్ఞప్తి మేరకు అవసరమున్న రైతుల పొలాల మట్టి నమూనాలు సేకరించి ఫలితాలు వచ్చే నెలాఖరులోగా అందచేసేటందుకు ప్రణాళిక చేసుకోవల్సిందిగా ఆదేశాలు జారీ చేశారు. వరి కొయ్యలు కాల్చకుండా యుద్ధప్రాతిపదికన రైతులకు అవగాహన కల్పించడం, అప్పటికీ వినకపోతే సంబంధిత అధికారులతో సమన్వయం చేసుకుంటూ, వరికొయ్యలు తగలపెడితే జరిమానాలు విధించాల్సిందిగా మంత్రి ఆదేశాలు ఇచ్చారు. మార్క్ ఫెడ్ ద్వారా మొక్కజొన్న, జొన్న, పొద్దుతిరుగుడు కొనుగోళ్ళను వేగవంతం చేసి ఈ నెలాఖరులోగా పూర్తి చేసేవిధంగా ఆదేశాలు ఇచ్చారు. మరోవైపు.. ఉద్యానశాఖ ఆధ్వర్యంలో ప్రభుత్వ కేటాయించిన భూములలో ఆధునిక సాంకేతికతతో పండ్లతోటల పెంపు మరియు నిర్వహణ బాధ్యతలు తీసుకొనే విధంగా ఆదేశాలు జారీ చేశారు.ఆయిల్ ఫాం కంపెనీల పనితీరు ఆధారంగా చర్యలు తీసుకోవాలని కోరారు. మరోవైపు.. మల్బరీ సాగుకు అనుకూల ప్రాంతాలను ఎంపిక చేసి పట్టు పరిశ్రమ అభివృద్ధికి చర్యలు తీసుకోవాల్సిందిగా కోరారు. వివిధ కేంద్ర ప్రభుత్వ పథకాలలో మ్యాచింగ్ గ్రాంటు బకాయి నిధుల విడుదలకు ప్రతిపాదనలు సిద్ధం చేయాల్సిందిగా ఆదేశాలు ఇచ్చారు. అన్ని రకాల సహకార సంఘాలలో సభ్యుల గుర్తింపు మరియు పదవీకాలం ముగిసిన సంఘాల ఎన్నికల నిర్వహణకు సత్వరమే చర్యలు తీసుకోవాలని కోరారు.



# ఎపిలో హింసాత్మక ఘటనలపై ఇసి సీరియస్

- కేంద్ర ఎన్నికల సంఘానికి నివేదించిన సిఎస్ - సిఎస్‌తో పాటు హాజరైన డిజిపి హరీష్ కుమార్ గుప్తా
- అరగంటపాటు పరిస్థితులపై వివరించిన సిఎస్ - అధికరాఉల ఉదాసీనతపై ఆగ్రహించిన ఇసి

**న్యూఢిల్లీ,మే16:** ఏపీలో 13న పోలింగ్, అనంతరం జరిగిన హింసాత్మక ఘటనలపై కేంద్ర ఎన్నికల సంఘం ముందు గురువారం సీఎస్, డీజీపీలు హాజరై వివరణ ఇచ్చారు. తమవద్ద ఉన్న సమాచారాన్ని అందించారు. అయితే వీరి తీరుపై కేంద్ర ఎన్నికల సంఘం ఆగ్రహం వ్యక్తం చేసినట్లు సమాచారం. వీరికి ఇసి నోటీసులు ఇచ్చిన సంగతి తెలిసిందే. ఈ క్రమంలో సీఎస్ జవహర్ రెడ్డి , డీజీపీ హరీష్ కుమార్ గుప్తా సీఈసీ ఎదుట గురువారం హాజర య్యారు. రాష్ట్రంలో పలుచోట్ల జరిగిన హింసాత్మక ఘటనలపై వారు వివరణ ఇచ్చారు. వీరితో పాటు నిఘా విభాగాధిపతి కుమార్ విశ్వజిత్ సైతం ఉన్నారు. మాచర్ల, నరసరావుపేట, చంద్రగిరి, తాడిపత్రిల్లో పోలింగ్ రోజు, అనంతరం హింస చెలరేగడంపై ఎన్నికల సంఘం తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేసింది. పరిస్థితిని ఎందుకు అదుపు చేయలేకపోయారని నిలదీసిన ఈసీ.. దీనికి బాధ్యులు ఎవరంటూ ప్రశ్నించింది. హింసాత్మక ఘటనలు జరిగిన తర్వాత ఏం చర్యలు తీసుకున్నారో పూర్తి వివరణ ఇవ్వాలని ఇరువురి ఉన్నతాధికారులను బుధవారం ఆదేశించిన నేపథ్యంలో వీరు ఎన్నికల సంఘం ఎదుట హాజరయ్యారు. దాదాపు 25 నిమిషాల పాటు వీరు కేంద్ర ఎన్నికల సంఘం అధికారుల ఎదుట వివరణ ఇచ్చినట్లు తెలుస్తోంది. పల్నాడు, తాడిపత్రి దాడులు, చంద్రగిరిలో ఏకంగా ఓ పార్టీ అభ్యర్థిపైనే దాడి చేయడం.. అటు, శ్రీకాకుళం నుంచి ఇటు కర్నూలు వరకూ జరిగిన హింసాత్మక ఘటనలపై ఈసీ ఆగ్రహం వ్యక్తం చేసినట్లు తెలుస్తోంది. ఎన్నికల్లో ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా జాగ్రత్తలు తీసుకోవాలని ముందుగానే ఆదేశించినా.. అధికారులు ఉదాసీనంగా వ్యవహరిం చారని మండిప డినట్లు సమాచారం. ముందస్తుగా ఇంటెలిజెన్స్ సమాచారాన్ని ఏ విధంగా క్రోడీకరించుకున్నారో. దానికి తగిన ఏర్పాట్లు కూడా తమ దృష్టికి రాలేదని ఆగ్రహం వ్యక్తం చేసినట్లు తెలుస్తోంది. రాష్ట్రవ్యాప్తంగా ఈ నెల 13న పోలింగ్ సందర్భంగా అనంతరం కూడా పల్నాడు, తాడిపత్రి, తిరుపతి, మాచర్ల ప్రాంతాల్లో భారీగా హింస చెలరేగింది. టీడీపీ, వైసీపీ వర్గాలు ఒకరికొకరిపై రాళ్లు, కర్రలతో దాడులు చేసుకున్నారు. కొన్ని ప్రాంతాల్లో పెట్రోల్ బాంబులు, బాణాసంచాతోనూ దాడులు జరిగాయి. ఈ క్రమంలో పలువురికి తీవ్ర గాయాలయ్యాయి. తిరుపతిలో చంద్రగిరి నుంచి టీడీపీ అభ్యర్థిగా ఉన్న పులివర్తి నానిపై వైసీపీ కార్యకర్తలు మంగళవారం దాడికి పాల్పడ్డారు. అక్కడ స్ట్రాంగ్ రూంల పరిశీలనకు వెళ్లిన ఆయన తిరిగి వస్తున్న సమయంలో దాడి చేశారు. రాళ్లు, ఆయుధాలతో దాడి చేయగా.. నాని, ఆయన భద్రతా సిబ్బందికి కూడా గాయాలయ్యాయి. వైసీపీ శ్రేణులను చెదరగొట్టేందుకు నాని భద్రతా సిబ్బంది రెండు రౌండ్లు గాల్లోకి కాల్పులు జరిపారు. అనంతరం అక్కడికి చేరుకున్న టీడీపీ శ్రేణులు ప్రతి దాడికి దిగాయి. దీంతో ఉద్రిక్త పరిస్థితి తలెత్తింది. అటు, పల్నాడు జిల్లాలోని మాచర్ల, కారంపూడిలోనూ ఉద్రిక్తతలు చెలరేగాయి. అలాగే, అనంతపురం జిల్లా తాడిపత్రిలోనూ టీడీపీ, వైసీపీ కార్యకర్తల ఘర్షణలతో హింస చెలరేగింది. ఓ సీఐకు సైతం గాయాల య్యాయి. ఈ క్రమంలో ఈ ఘటనలన్నింటిపైనా తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేసిన కేంద్ర ఎన్నికల సంఘం సీఎస్, డీజీపీలకు సమన్లు జారీ చేసింది. ఇద్దరూ వ్యక్తిగతంగా వచ్చి వివరణ ఇవ్వాలని ఆదేశించింది. దీంతో గురువారం వారు ఎన్నికల సంఘం ఎదుట హాజరై వివరణ ఇచ్చారు. ఎన్నికలు, పోలింగ్ అనంతరం రాష్ట్రంలోని పలుచోట్ల చోటుచేసుకున్న హింసాత్మక ఘటనలపై ఈసీకి వివరణ ఇచ్చారు. రాష్ట్రంలో విచ్చల విడిగా దాడులు, వాహనాలు తగులబెట్టడం వంటి ఘటనల్ని ఎందుకు అదుపు చేయలేకపోయారని ఈసీ నిలదీసింది. పరిస్థితిని అదుపుచేయకుండా ఏం చేస్తున్నారని ప్రశ్నించిన ఈసీ.. దీనికి బాధ్యులు ఎవరంటూ మండిపడిం ది.దాదాపు 20 నుంచి 25 నిమిషాల పాటు ఎన్నికల సంఘం అధికారులు వీరి నుంచి వివరణ తీసుకొని పంపించినట్లు తెలుస్తోంది. ఎన్నికల్లో ఎలాంటి అవాంఛనీయ ఘటనలు తలెత్తకుండా జాగ్రత్తలు తీసుకోవాలని ముందుగానే ఆదేశించినా.. అధికారులు పూర్తిగా నిర్లిప్తంగా వ్యవహరించడంపై మండిపడినట్లు తెలుస్తోంది.

## ఎపిలో వెంటనే అల్లర్లను అరికట్టండి

**సీఎస్, డీజీపీ, ఎన్నికల ప్రధానాధికారికి హైకోర్టు ఆదేశాలు**

**అమరావతి,మే16:** ఆంధ్రప్రదేశ్‌లో అసెంబ్లీ, లోక్‌సభ ఎన్నికలకు సంబంధించి పోలింగ్ ముగిసినా పలు జిల్లాల్లో అల్లర్లు, దాడులు కొనసాగుతున్నాయి. ఈ హింసాత్మక ఘటనలపై గురువారం హైకోర్టులో పిటిషన్ దాఖలైంది. ఎన్నికల తర్వాత కూడా దాడులు ఆగట్లేదని, దాడులను అదుపు చేయడంలో పోలీసులు విఫలమ య్యారని పిటిషన్‌లో పేర్కొన్నారు. అల్లర్లు జరగకుండా సీఎస్, డీజీపీని ఆదేశించాలని పిటిషనర్ తరపు న్యాయవాది కోర్టుకు విజ్ఞప్తి చేశారు. పల్నాడు జిల్లాలో ఇప్పటికే 144 సెక్షన్ అమలు చేశామని ప్రభుత్వం తరపు న్యాయవాది కోర్టుకు తెలిపారు. ఇరుపక్షాల వాదనలు విన్న ఉన్నత న్యాయస్థానం.. అల్లర్లను అరికట్టాలని రాష్ట్ర సీఎస్, డీజీపీ, రాష్ట్ర ఎన్నికల ప్రధానాధికారికి ఆదేశాలు జారీ చేసింది.

## రైతుల విషయంలో ఇద్దరూ ఇద్దరే

**కాంగ్రెస్, బిఆర్ఎస్‌లపై మండిపడ్డ కొండా**

**హైదరాబాద్,మే16:** తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం బాధ్యతరాహిత్యంగా వ్యవహరిస్తోందని, ఆరు గ్యారెంటీలు అసాధ్యమైన హామీలని మాజీ ఎంపీ కొండా విశ్వేశ్వర్ రెడ్డి అన్నారు. భాజపా రాష్ట్ర కార్యాలయంలో ఆయన మీడియాతో మాట్లాడారు. రాష్ట్ర ప్రభుత్వ ఖజానాలో డబ్బు లేదు. ఉద్యోగులకు జీతాలు ఇవ్వలేని పరిస్థితులు ఉన్నాయి. రైతుల రుణమాఫీకి రూ.32వేల కోట్లు కావాలి. అది సాధ్యమయ్యే పనేనా అని ప్రశ్నించారు. కేసీఆర్ హయాంలోనే రైతు సమస్యలు మొదలయ్యాయని, రైతులునష్టపోవడానికి రెండు ప్రభుత్వాల తప్పిదాలు ఉన్నాయని అన్నారు. కేంద్రంలో అధికారంలోకి వస్తే 5 కేజీలు కాదు.. 10 కేజీల బియ్యం ఇస్తామంటూ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ఖర్గే ఆలోచన లేకుండా మాట్లాడుతున్నారని ఎద్దేవా చేశారు. అసెంబ్లీ ఎన్నికలకు ముందు ఆరు గ్యారెంటీలు ఇస్తామన్న కాంగ్రెస్ పార్టీ.. అధికారంలోకి వచ్చాక ఆరు మోసాలు చేస్తోందని మాజీ ఎంపీ బూర నర్సయ్య గౌడ్ విమర్శించారు. కార్పొరేషన్ పేరు మీద రైతులను మరోసారి మోసం చేసేందుకు సీఎం రేవంత్ ప్రయత్నం చేస్తున్నారని ఆరోపించారు. రైతు రుణమాఫీ చేస్తారా చేయాణ అనేది రైతులకు స్పష్టంగా చెప్పాలని డిమాండ్ చేశారు. రైతులకు పంట బోనస్ రూ.7,500 కోట్లు పెండింగ్‌లో ఉన్నాయన్నారు. రైతులకు ఇచ్చిన హామీల అమలుకు సంఘటితమైన ఉద్యమాలు చేస్తామన్నారు.

## పివోకెపై పట్టు కోల్పోయేలా చేసారు

**నాటి కాంగ్రెస్ తప్పిదాలపై జైశంకర్ ఘాటు విమర్శలు**

**న్యూఢిల్లీ,మే16:** ఒకరు చేసిన పొరబాటు కారణంగా పాక్ ఆక్రమిత కశ్మీర్ (పీవోకే)పై భారత్ తాత్కాలిక నియంత్రణ కోల్పోయిందని విదేశాంగ మంత్రి జై శంకర్ పేర్కొన్నారు. 'విశ్వబంధు భారత్' కార్యక్ర మంలో పాల్గొన్న ఆయన కాంగ్రెస్‌పై తీవ్ర విమర్శలు గుప్పించారు. ఆ పార్టీ హయాంలో జరిగిన తప్పులను ఎత్తిచూపారు. లక్ష్మణ రేఖను దాటి పీవోకేను భారత్ విలీనం చేసుకుంటుందా? అని అడిగిన ప్రశ్నకు.. జై శంకర్ స్పందిస్తూ.. 'లక్ష్మణ రేఖ లాంటివి ఉన్నాయంటే నేను నమ్మను. పీవోకేను భారత్‌లో భాగంగానే భావిస్తున్నా. కొందరి బలహీనత వల్ల అది చేజారింది. పీవోకేపై పట్టు కోల్పోయేందుకు వారి పొరబాటే కారణం అని పరోక్షంగా నెహ్రూను ఉద్దేశించి ఆరోపణలు చేశారు.

# పాక్‌తో మ్యాచ్‌లో రోహిత్ డౌటే..!?




ప్రతిష్ఠాత్మక 20 ప్రపంచ కప్ కు కౌంట్ డౌన్ ప్రారంభమైంది. జూన్ 2 నుంచి 20 జట్ల మధ్య పోటీ ప్రపంచ కప్ యుద్ధం ఆరంభం కానుంది. టోర్నీలో భాగంగా జూన్ 5న ఐర్లాండ్‌తో టీమిండియా తొలి మ్యాచ్ ఆడనుంది. ఈ మ్యాచ్‌కు ముందు టీమిండియా ప్రాక్టీస్ మ్యాచ్ ఆడాల్సి ఉంది. ఆసక్తికరంగా, ఈ వార్మప్ మ్యాచ్‌ని న్యూయార్క్‌లో ఆడాలని టీమ్ ఇండియా భావిస్తోంది. కానీ టీమ్ ఇండియా ఈ అభ్యర్థనను తిరస్కరించిన ఐసీసీ ఫ్లోరిడాలో వార్మప్ మ్యాచ్‌ను నిర్వహిస్తోంది. నిజానికి టీమ్ ఇండియా తన తొలి 4 మ్యాచ్‌ల్లో 3 మ్యాచ్‌లు న్యూయార్క్‌లో ఆడాల్సి ఉంది. అందుకే టీ20 ప్రపంచకప్‌కు ముందు న్యూయార్క్‌లో ప్రాక్టీస్ మ్యాచ్‌లు ఆడాలని టీమిండియా భావిస్తోంది. కానీ నివేదికల ప్రకారం, ఐసిసి, వెస్టిండీస్ క్రికెట్ బోర్డు, బీసీసీఐ అభ్యర్థనకు గ్రీన్ సిగ్నల్ ఇవ్వడం లేదని తెలుస్తోంది. ఒకవేళ టీమ్ ఇండియా న్యూయార్క్‌లో వార్మప్ మ్యాచ్ ఆడితే అది కచ్చితంగా జట్టుకు మేలు చేస్తుంది. ఎందుకంటే ఇదే మైదానంలో రోహిత్ జట్టు పాకిస్థాన్‌తో మ్యాచ్ ఆడాల్సి ఉంది. ఈ మైదానంలో వార్మప్ మ్యాచ్ జరిగితే.. పాకిస్థాన్ తో మ్యాచ్ కు ముందు న్యూయార్క్ పరిస్థితులకు తగ్గట్టుగా భారత ఆటగాళ్లు సత్తా చాటుతారు. అయితే ఇందుకు ఐసీసీ అనుమతించడం లేదు.నిజానికి బీసీసీఐ విజ్ఞప్తిని ఐసీసీ తిరస్కరించడానికి బలమైన కారణం ఉంది. కారణం.. ఈ మైదానంలో టీమ్ ఇండియా ప్రాక్టీస్ మ్యాచ్ ఆడేందుకు అనుమతిస్తే అది మన జట్టుకు మేలు చేసే అవకాశం ఉంది. మే 25 లేదా 26న టీమిండియా ప్రాక్టీస్ మ్యాచ్ జరగనుంది. మే 21న జరిగే ప్రపంచకప్‌కు టీమిండియా ఆటగాళ్లు కొందరు బయలుదేరుతారని గతంలో వచ్చాయి. అయితే ఆ తర్వాత ఈ తేదీని వాయిదా వేశారు. ఇప్పుడు ఐపీఎల్ ప్లేఆఫ్ రేసు నుంచి బయటపడ్డ కొందరు ఆటగాళ్లు మే 24న అమెరికా వెళ్లనున్నారు. వీరిలో రోహిత్ శర్మ, హార్దిక్ పాండ్యా, సూర్యకుమార్ యాదవ్, శుభ్‌మన్ గిల్ వంటి ఆటగాళ్లు ఉన్నారు. ఐర్లాండ్‌తో టీమ్ ఇండియా ప్రపంచకప్ ప్రచారాన్ని ప్రారంభించనుంది. టీ20 ప్రపంచకప్‌లో టీమిండియా 4 లీగ్ మ్యాచ్‌లు ఆడనుంది. టీమ్ ఇండియా గ్రూప్‌లో ఐర్లాండ్, పాకిస్థాన్, అమెరికా, కెనడా ఉన్నాయి. ఈ గ్రూప్ తర్వాత మరో సూపర్ 8 రౌండ్ జరుగుతుంది, ఈ గ్రూప్ నుండి టాప్ 4 జట్లు సెమీ-ఫైనల్‌లోకి ప్రవేశిస్తాయి.

టీ20 ప్రపంచకప్ కోసం టీమిండియా:

రోహిత్ శర్మ (కెప్టెన్), హార్దిక్ పాండ్యా, యస్సావి జైస్వాల్, విరాట్ కోహ్లీ, సూర్యకుమార్ యాదవ్, రిషబ్ పంత్, సంజు శాంసన్, శివమ్ దూబే, రవీంద్ర జడేజా, అక్షర్ పటేల్, కుల్దీప్ యాదవ్, యుజ్వేంద్ర చాహల్, అర్షదీప్ సింగ్, జస్‌ప్రీత్‌దీప్ సింగ్, బుమ్రా, మహ్మద్ సిరాజ్.

రిజర్వులు: శుభమన్ గిల్, రింకూ సింగ్, ఖలీల్ అహ్మద్, అవేష్ ఖాన్.

# రిటైర్మెంట్ ప్రకటించిన సునీల్ ఛేత్రీ



భారత్‌లో ఫుట్‌బాల్ పేరు వినిపించగానే ఠక్కుల గుర్తుకొచ్చే పేరు.. సునీల్ ఛెత్రి. ఇండియన్ ఫుట్‌బాల్‌కు కేరాఫ్ అడ్రస్ ఈ పేరు. క్రికెట్‌ను ఓ మతంలా ఆరాధించే భారత్ గడ్డపై ఫుట్‌బాల్‌కు మంచి గుర్తింపును తీసుకుని రావడంలో కీలక పాత్ర పోషించిన ఏకైక ప్లేయర్ అతనే. తాజాగా సునీల్ ఛెత్రి సంచలన నిర్ణయం తీసుకున్నాడు. రిటైర్మెంట్ ప్రకటించాడు. ఫుట్‌బాల్‌కు వీడ్కోలు పలికాడు. జూన్ 6వ తేదీన కువైట్‌తో జరగబోయే ఫీఫా వరల్డ్ కప్ క్వాలిఫయర్ మ్యాచ్ అనంతరం రిటైర్ అవుతానని వెల్లడించాడు. ఈ మేరకు తన అధికారిక సోషల్ మీడియా ప్లాట్‌ఫామ్స్‌పై దీనికి సంబంధించిన సమాచారాన్ని పోస్ట్ చేశాడు. 19 సంవత్సరాలుగా ఫుట్‌బాల్‌ను ప్రాణంగా ప్రేమిస్తూ వచ్చానని, ఇప్పుడు వీడ్కోలు తీసుకోవాల్సిన సమయం వచ్చిందని చెప్పాడు. తీవ్రమైన ఒత్తిడి, అంతకుమించిన ఆనందం ఫుట్‌బాల్ మ్యాచ్‌లల్లో ఆస్వాదించగలిగానని పేర్కొన్నాడు. ఎప్పుడూ వ్యక్తిగతంగా ఆలోచించలేదని, దేశం కోసం ఆడిన అనేక మ్యాచ్‌లు.. తనకు చిరస్మరణీయంగా మిగిలిపోతాయని చెప్పాడు. రిటైర్ కావాలనే విషయంపై రెండు నెలలుగా తర్జనభర్జన పడుతూ వచ్చానని, మ్యాచ్ ఆడిన ప్రతీసారీ ఇదే- తన చివరి గేమ్ అవుతుందని భావిస్తూ వచ్చానని వివరించాడు. ఫుట్ బాల్ నుంచి రిటైర్ కావాలనే విషయంపై అంత తేలిగ్గా నిర్ణయాన్ని తీసుకోలేదని, మానసిక సంఘర్షణను అనుభవించినట్లు చెప్పాడు. రిటర్మెంట్‌పై తల్లిదండ్రులు, భార్య, కుటుంబ సభ్యులతో చర్చించిన తరువాతే నిర్ణయం తీసుకున్నానని సునీల్ ఛెత్రి చెప్పాడు. తన నిర్ణయం విన్న తరువాత నాన్న సంతోషించాడని పేర్కొన్నాడు. అమ్మ, భార్య మాత్రం కలత చెందారని అన్నాడు. ఇకపై దేశం తరఫున ఆడబోవట్లేదనే విషయం వారిని ఆవేదనకు గురి చేసిందని అన్నాడు. జాతీయ జట్టు తరఫున ఇప్పటివరకు 145 మ్యాచ్‌లను ఆడిన సునీల్ ఛెత్రి.. 93 గోల్స్ చేశాడు. 2011, 2015, 2021లో జరిగిన శాఫ్ ఛాంపియన్‌షిప్ టోర్నమెంట్, 2007, 2009, 2012 నెహ్రూ కప్‌లల్లో అతను మెరుపులు మెరిపించాడు. 2008లో ఏఎఫ్‌సీ ఛాలెంజ్ కప్‌ను గెలవడంలో కీలక పాత్ర పోషించాడు.

# నితీష్ కుమార్ రెడ్డికి జాక్‌పాట్!



సన్‌రైజర్స్ హైదరాబాద్ యువ సంచలనం నితీష్ కుమార్ రెడ్డికి జాక్‌పాట్ ధర దక్కింది. గురువారం జరిగిన ఆంధ్ర ప్రీమియర్ లీగ్(ఏపీఎల్) సీజన్-3కి సంబంధించిన వేలంలో నితీష్ కుమార్ రెడ్డి రూ. 15.6 లక్షల భారీ ధర పలికాడు. దాంతో ఈ లీగ్ చరిత్రలోనే అత్యధిక ధర పలికిన ఆటగాడిగా నిలిచాడు. 20 ఏళ్ల ఈ యువ ఆల్‌రౌండర్‌ను గోదావరి టైటాన్స్ దక్కించుకుంది. ఐపీఎల్ 2023 వేలంలో అతన్ని సన్‌రైజర్స్ హైదరాబాద్ రూ. 20 లక్షల కనీస ధర కొనుగోలు చేసిన విషయం తెలిసిందే. ఐపీఎల్ 2023 సీజన్‌లో నితీష్ కుమార్ రెడ్డికి ఎక్కువ అవకాశాలు రాకున్నా.. తాజా సీజన్‌లో సంచలన ప్రదర్శన కనబర్చాడు. దాంతో అతను రెగ్యులర్ ఆటగాడిగా జట్టులో కొనసాగుతున్నాడు. ఈ సీజన్‌లో ఇప్పటి వరకు 9 మ్యాచ్‌లు ఆడిన నితీష్ కుమార్ రెడ్డి 239 పరుగులతో పాటు మూడు వికెట్లు తీసాడు. ఆంధ్ర ప్రీమియర్ లీగ్ వేలాన్ని హోటల్ రూమ్‌లో నుంచి తన ట్యాబ్‌లో వీక్షించిన నితీష్ కుమార్ రెడ్డి.. భారీ ధర పలకడంపై సంతోషం వ్యక్తం చేశాడు. ప్రస్తుతం ఇందుకు సంబంధించిన వీడియో నెట్టింట వైరల్‌గా మారింది. ఆంధ్ర క్రికెట్ అసోసియేషన్ ఆధ్వర్యంలో జరుగుతున్న ఆంధ్ర ప్రీమియర్ లీగ్ దిగ్విజయంగా రెండు సీజన్లను పూర్తి చేసుకుంది. ఈ టోర్నీలో మొత్తం 6 జట్లు పోటీపడుతాయి. బెజవాడ టైగర్స్, ఉత్తరాంధ్ర లయన్స్, గోదావరి టైటాన్స్, రాయలసీమ కింగ్స్, వైజాగ్ వారియర్స్, కోస్టల్ రైడర్స్ పేరిట ఆరు జట్లు బరిలోకి దిగుతాయి. ప్రతిభ కలిగిన స్థానిక ఆటగాళ్లను వెలుగులోకి తీసుకురావడమే ఈ టోర్నీ ముఖ్య ఉద్దేశమని ఆంధ్ర క్రికెట్ అసోసియేషన్ కార్యదర్శి గోపినాథ్ రెడ్డి తెలిపారు.

# బిగ్‌బాస్‌లోకి చాహల్ భార్య..



ప్రముఖ టీవీ డ్యాన్స్ రియాలిటీ షో 'ఝలక్ దిఖ్లా జా' తర్వాత భారత క్రికెటర్ యుజ్వేంద్ర చాహల్ భార్య ధనశ్రీ వర్మ ఫేట్ పూర్తిగా మారిపోయింది. తన డ్యాన్స్‌తో ఎంతో మంది అభిమానులను సొంతం చేసుకున్న ధనశ్రీ త్వరలో జియో రియాల్టీ షో 'బిగ్ బాస్ %ాు%' సీజన్ 3లోకి ప్రవేశించవచ్చు. నిజం చెప్పాలంటే ఇంతకు ముందు కూడా ధనశ్రీకి సల్మాన్ ఖాన్ రియాలిటీ షోలో ఆఫర్ వచ్చింది. కానీ కొన్ని కారణాల వల్ల హౌజ్‌లోకి వెళ్లలేకపోయింది. ఇప్పుడు మరోసారి షో కోసం బిగ్ బాస్ టీమ్ ఆమెను సంప్రదించింది. ధనశ్రీ సోనీ టీవీ డ్యాన్స్ రియాలిటీ షో 'ఝలక్ దిఖ్లా జా'లో 'వైల్డ్ కార్డ్' కంటెస్టెంట్‌గా ప్రవేశించింది. ఆమె హుషారెత్తించిన డ్యాన్స్ లకు జడ్జిలతో పాటు ఎంతో మంది అభిమానులు ఫిదా అయ్యారు. శివ థాకరే, రామ్ చంద్ర వంటి వంటి స్ట్రాంగ్ కంటెస్టెంట్లను కాదని ధనశ్రీ ఈ షోలో టాప్ 3లో తన స్థానాన్ని సంపాదించుకోవడానికి ఇదే కారణం. ధనశ్రీ ప్రయాణంలో భారత క్రికెట్ జట్టు సభ్యులు కూడా ముఖ్య పాత్ర పోషించారు. షో గ్రాండ్ ఫినాలేలో భారత క్రికెట్ జట్టులోని పలువురు ఆటగాళ్లు ధనశ్రీకి ఓటు వేయాలని విజ్ఞప్తి చేశారు. కాగా ధనశ్రీ బిగ్ బాస్ హౌజ్ లోకి వస్తే క్రికెట్ అభిమానులు కూడా తమ షో వైపు ఆకర్షితులవుతారని బిగ్ బాస్ టీమ్ కోరుకుంటోంది. అయితే చాహల్ భార్య బిగ్ బాస్ హౌజ్ ఎంట్రీపై ఇప్పటి వరకు ధనశ్రీ కానీ, జియో కానీ అధికారిక ప్రకటన వెలువరించలేదు. ఐపీఎల్ తర్వాత ' బిగ్ బాస్ %ాు% ' సీజన్ 3 జూన్‌లో ప్రారంభం కానుంది. విక్కీ జైన్, మాక్స్‌టర్న్, థాగేష్, షాజాదా ధామి, ప్రతీక్షా హొన్ముఖే, శ్రీరామ్ చంద్ర, షీజాన్ ఖాన్, అర్హాన్ బెహ్ల్ వంటి చాలా మంది కంటెస్టెంట్లు షోలో చేరమని బిగ్ బాస్ బృందం సంప్రదించింది. వీరిలో ఎంతమంది ఈ షోలో పాల్గొనేందుకు అంగీకరిస్తారనేది ఇప్పుడు ఆసక్తికరంగా మారింది. కాగా ఫేమస్ యూట్యూబర్ గా ఎంతో మంది అభిమానులను సంపాదించుకుంది ధన శ్రీ వర్మ. ఆమె డ్యాన్స్ లకు సోషల్ మీడియాలో మంచి ఆదరణ ఉంది. గతంలో పలువురు భారత క్రికెటర్లతో కలిసి స్టెప్పులేసింది అందాల తార.

